بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 4

సంచిక 39

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**26 సెప్టెంబర్ 2019, 26 ముహర్రమ్ 1441, హి.ఖ, 26 తబూక్ 1398, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَلَّذِیۡنَ یُنۡفِقُوۡنَ فِی السَّرَّآءِ وَالضَّرَّآءِ وَالۡکٰظِمِیۡنَ الۡغَیۡظَ وَالۡعَافِیۡنَ عَنِ النَّاسِ ؕ وَاللّٰہُ یُحِبُّ الۡمُحۡسِنِیۡنَ ۚ

"సంపన్నులైనను, పేదవారైనను వినియోగించు వారు, తమ కోపమును నిగ్రహించుకొను వారు, ఇతరులను క్షమించువారు, సత్కార్యములు చేయువారిని అల్లాహ్ ప్రేమించును. "

(ఆలే ఇమ్రాన్: 135)

పవిత్ర ఖుర్ఆన్ పరిది మాత్రం చాలా విశాలమైనది. ప్రళయ కాలం వరకు ఆ చట్టము మార్పు రహితము. అన్ని జాతులకు, అన్ని కాలాలకు ఆ చట్టము వర్తించును. ............ పవిత్ర ఖుర్ఆన్ అన్ని మానవ జాతుల వారి కొరకు అవతరించెను. ఏ ఒక్క జాతికో, ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండెను. కాని ఇంజీల్ మాత్రం ఒక ప్రత్యేక జాతి కొరకు అవతరించబడెను. అందుకోసమే మసీహ్ అలైహిస్సలాం పదే పదే "నేను బనీ ఇస్రాయీలుల తప్పిపోయిన గొర్రెల అన్వేషణ కోసం వచ్చానని" తెల్పిరి.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### గ్రంథ వైభవమునకు గల ప్రత్యేకత:-

గ్రంథ వైభవమునకు గల ప్రత్యేకత, కారణములు ఏమిటనగా అందులో అన్ని అవకాశాలు కల్పించబడాలి. స్పష్టత, సంభాషణాంశములను వీడకూడదు. సత్యతను, వివేకమును విడిచిపెట్టరాదు. సూర్యుని వలే ప్రకాశించు నట్టి ఇలాంటి మహిమలు కేవలం పవిత్ర ఖుర్ఆన్లోనే గలవు. అన్ని రంగాలకు చెందిన విషయాలలో ఈ మహిమలను కల్గియుండును. " ఒక చెంపపై కొట్టినచో రెండవ చెంప చూపుము" అని తెల్పి ఇంజీల్ వలే కేవలం మాటలతోనే సమయాన్ని గడుపదు. అంతేగాకా ఈ బోధనలు వివేకవంతమైన కార్యాచరణకు ఎంత వరకు దోహదపడును? అని గాని లేదా మానవ స్వభావం ఎంతవరకు ఈ బోధనలను అంగీకరించును? అని ఆలోచన రహితముగా ఉండదు.

ఇందుకు భిన్నముగా పవిత్ర ఖుర్ఆన్ బోధనలను అధ్యాయణం చేసినచో మానవ ఆలోచనలు ఏ స్థాయిలోను ఇంత శక్తివంతముగా ఉండవని, ఇలాంటి సంపూర్ణమైన, లోప రహితమైన బోధనలు భూలోకుల మేథస్సు, ఆలోచనలకు తట్టవనే వాస్తవం తెలుస్తుంది. వేలా మంది నిస్సహాయులు మన ముందు ఉన్నప్పుడు అందులో కేవలం ఒకరిద్దరికి కొంత సహాయం చేసిమిగిలిన వారిని వదిలి వేయడం సమంజసమేనా?. ఇంజీల్ కూడ ఒకే అంశంపై శ్రద్ధ చూపింది. ఇతర అంశాలు దానికి గుర్తుకురాలేదు. ఇందుకై మనం ఇంజీల్ను తప్పుకూడదు. ఎందుకనగా ఇది యూదులు చేసుకున్న పాపకర్మల ప్రతిఫలం. వారి అవగాహనలు, శక్తి సామర్థ్యాలను అనుసరించియే ఇంజీల్ అవతరించింది. "ఎలాంటి ఆత్మకు అలాంటి దేవదూత." ఇందులో ఎవరిని తప్పుపట్టగలము?.

### ఇంజీల్ బోధనలు పరిమిత కాలం వరకే:-

ఇవియే గాకుండా ఇంజీల్ బోధనలు ఒక పరిమిత కాలానికి, పరిమిత ప్రాంతానికి, పరిమిత జాతికే చెందుతాయి. ఆంగ్లేయులు పరిమిత ప్రాంతాలకు, పరిమిత కాలానికి చట్టాలను రూపొందించేవారు. ఆ సమయం గడిచిపోయిన తరువాత వాటి ప్రభావం కనిపించదు. అదే విధముగా ఇంజీల్ కూడ ఒక పరిమిత చట్టము. అది అందరి కొరకు కాదు. కాని పవిత్ర ఖుర్ఆన్ పరిది మాత్రం చాలా విశాలమైనది. ప్రళయ కాలం వరకు ఆ చట్టము మార్పు రహితము. అన్ని జాతులకు, అన్ని కాలాలకు ఆ చట్టము వర్తించును. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. వ ఇన్ మిన్ షైన్ ఇల్లా ఇందనా ఖజాయినుహు వమా నునజ్జిలుహు ఇల్లా బికద్రిన్ మాలూమ్ (అల్ హజర్: 22) అనగా మేము మా ఖజానాల నుండి కొంత మేరకు పరిజ్ఞానాన్ని తెలియపర్చుతాము. ఇంజీల్లో తెల్పబడిన విషయాలు కూడ ఈ మేరకు చెందినవే. అందుకే ఇంజీల్లో పేర్కొనబడినవన్ని సారాంశములో పేర్కొన్నచో ఒక పుటలోకి వచ్చును.

### ఖుర్ఆన్ అన్ని కాలముల కొరకు:-

కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రం అన్ని కాలముల సంస్కరణకు ప్రాముఖ్యతనిచ్చినది. ఆటవిక జీవన విధానం నుండి మానవతా జీవన విధానమునకు మార్చుట, సాధారణ మానవుని నుండి గౌరవప్రదమైన మానవునిగా తీర్చిదిద్దడం, తద్వారా ధార్మిక శాసనము ప్రకారం హద్దులను, ఆదేశాలను పాటించునట్లు చేయడం, అలా చివరికి దైవ జనులుగా తీర్చిదిద్దడం ఇది పవిత్ర ఖుర్ఆన్ అవతరణ ఉద్దేశం. ఈ పదాలు సంక్షిప్తముగా ఉన్నప్పటికి ఇందులో వేలాది విభాగాలు గలవు. కాని యూదులు, ప్రకృతి ఆరాధకులు, అగ్నిని పూజించువారు మరియు ఇతర జాతులలో దుష్ట ఆత్మ పని చేయుచున్నది. అందుకోసమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరిని ఉద్దేశించి దైవంను గూర్చి ఇలా ఎలుగెత్తి ప్రకటించిరి. ఖుల్ యా అయ్యు హన్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅ (ఆరాఫ్: 159) అందుకే సమయాను కూలముగా అవతరించిన ఆయా జాతుల బోధనలన్నింటికి పవిత్ర ఖుర్ఆన్ సంక్షిప్త, సంపూర్ణ గ్రంథముగా అవతరించవలసి యుండెను. ఆపై వివిధ కాలాలలో భూవాసులకు అందజేయుటకు ఆయా అవతారులపై అవతరించిన ఆకాశ సంకేతములను కూడ తనలో ఇమిడింపజేసుకోవలసి యుండెను. పవిత్ర ఖుర్ఆన్ అన్ని మానవ జాతుల వారి కొరకు అవతరించెను. ఏ ఒక్క జాతికో, ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండెను. కాని ఇంజీల్ మాత్రం ఒక ప్రత్యేక జాతి కొరకు అవతరించబడెను. అందుకోసమే మసీహ్ అలైహిస్సలాం పదే పదే "నేను బనీ ఇస్రాయీలుల తప్పిపోయిన గొర్రెల అన్వేషణ కోసం వచ్చానని" తెల్పిరి. **(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 72).**

### 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**(దుఆ ప్రాముఖ్యత)**

(గత సంచిక తరువాత) తర్వాత నేను పూర్తి సంఘటన మిర్జా గారికి వ్రాసి పంపుదును. కనుక అతన్ని వదిలివేయబడెను. తర్వాత అతడు ఈ పూర్తి సంఘటనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వ్రాస నాతో పొరపాటు జరిగినది, నేను మీ స్థాయిని గుర్తించలేకపోయిననానని అనెను. కనుక మీరు నన్ను క్షమించగలరు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. మియా అబ్దుల్ అజీజ్ ముఘల్ లాహౌర్ వారు ఇట్లు వినిపించేవారు. (వారి వంశీయులైన అనేకులు ఇక్కడ కూడ యున్నారు) మిర్జా గారికి మిస్మరిజం తెలుసు, ఈ విద్యలో వారు నీ కంటే ఎక్కువున్నారని నీవెందుకు భావించలేదని నేను ఆ హిందును అడిగినాను. అతడిట్లనెను. ఇది సాధ్యము కాదు. ఎందుకనగా మిస్మరిజం కొరకు శ్రద్ధ అనవార్యము. ఈ పని పూర్తి నిశ్శబ్దము, మౌనమును కోరును. కాని మిర్జా గారు మాట్లాడుచుండిరి. అందుకే వారి సంకల్పశక్తి పృథ్వీది కాక ఆకాశానిదని నేను గ్రహించినాను. మరో సందర్భమున జాతి అభివృద్ధి కోసం మన బాధ్యతలను ప్రస్తావించుచు, మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ధార్మిక వ్యవహారములలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యెక్క స్థాయిని గూర్చి ఎంత పౌరుషంగా యుండేవారో తెలియజేయుచు ఇలా తెలిపిరి.

జాతి అభివృద్ధి కోసం పాటించవలసిన సూచనలు ఏమిటనగా సిద్ధాంతంలోనైన, వ్యవహారికంలోనైన ప్రతి ఒక్కరు నిజాయితిని అలవర్చుకొనవలెను. కేవలం మసీహ్ మరణంను విశ్వసించి మరియు మాకు ఇదియే సరిపడునని తెల్పుకోవడం సరికాదు. బదులుగా మసీహ్ మరణ వ్యవహారమును దృష్టి యందుంచుకొనుచు మనము దానిని ఎందుకు విశ్వసించాలి అని ఆలోచించుము. మనకు మసీహ్ సజీవ సిద్ధాంతము వలన కలుగు నష్టమేమిటినగా ప్రథమముగా మపీహ్ సజీవ సిద్ధాంతము వలన హజ్రత్ ఈసా అలైహిస్సాలాం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహ్ అలైహి వస్సలం కన్న గొప్పవారగుదురు. వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లాంటి గొప్ప ప్రవక్త మరెవ్వరు లేరు, ఇకపై ఉండరు కూడ. మరియు మసీహ్ సజీవ సిద్ధాంతము స్వీకరించడం వలన ప్రపంచ నలుమూలలను వాస్తవముగా సంస్కరించినటువంటి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మసీహ్ ఆధిక్యతను సంతరించిన వారగుదురు. ఇది ఇస్లాం సిద్ధాంతాలకు విరుద్ధం. మసీహ్ ముహమ్మద్ ప్రవక్తసల్లల్లాహ్ అలైహి వస్సలం కన్న గొప్పవారనే ఆలోచనను ఒక్క క్షణం కోసమైన మన హృదయంలో కల్గనీయలేము. అంతేగాక హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భూమిలో సమాధి కాగా హజ్రత్ ఈసా అలైహిస్సాలాం మాత్రం నాలుగవ ఆకాశంపై సజీవంగా ఉన్నారు అనే నమ్మకం ఇస్లాంను ఎంతగానో కించపర్చినట్లవుతుంది.

మసీహ్ సజీవ సిద్ధాంతము వలన కలుగు రెండవ నష్టం ఏమిటనగా దాని ద్వారా దేవుని ఏకత్వానికి కలంకం ఏర్పడును. ఈ రెండు నష్టాల దృష్ట్యనే మనము మసీహ్ మరణ వ్యవహారంలో శ్రద్ధ కనబర్చుతున్నాము. ఒక వేళ ఈ రెండు నష్టాలు లేనిచో మసీహ్ ఆకాశంలో ఉన్నను, లేదా భూమిలో ఉన్నను మనకు ఎలాంటి సంబంధము యుండేది కాదు. కాని అతని ఆకాశ జీవితం మూలంగా ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అవమానం కలుగుతుంది, ఏకేశ్వర ఆరాధనలో మార్పు కలుగుతుంది. ఇట్టి నేపథ్యంలో మనము ఎలా ఆ సిద్ధాంతమును భరించగలము. అంతేగాక మసీహ్, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కన్న గొప్పవారు అనే సిద్ధాంతమును విశ్వసించాలి అనే వాక్కును కూడ వినుటకు మేము సిద్ధంగా లేము.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెలిపిరి. ఏప్పుడైనా సాధారణ అహ్మదీయులు మసీహ్ మరణం గూర్చి చర్చించు చున్నప్పుడు, ఆధారాలను ప్రవేశపెడుచున్నప్పుడు వారిలో ఉత్సాహం కల్పించక పోవడమే గాక, వారు ఈ అంశంపై చర్చను జరుపు సందర్భము ఎలా ఉండుననగా సాధారణంగా ముచ్చటిస్తున్నట్లు ఉండడాన్ని మనము చూస్తుంటాము. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంపై చర్చజరుపుచున్నప్పుడు వారు ఉద్రేకము వలన కంపించేవారు. మరియు వారి సంభాషణలో ఎంత వైభవం కన్పించేదనగా వారు మసీహ్ సజీవ సిద్ధాంతాన్ని ముక్కలు, ముక్కలు చేయుచుండేవారు. ఆ సందర్భములో వారు పూర్తిగా ప్రకోపానికి లోనయ్యేవారు. అంతేగాక ప్రపంచ అభివృద్ధిలో ఆటంకముగా నున్న ఈ బరువైన రాయిని నేను తీసి దూరంగా విసిరివేయుచున్నాను మరియు ప్రపంచం అంధకారంలో మునిగిపోగా నేను దానిని ఉషోదయంలోనికి తీసుకవెళ్తున్నానన్న ధోరణిని చాలా ఉత్తేజంతో తెల్పేవారు. వారు ఈ అంశంపై ఎప్పుడు ఉపన్యసించినను వారి వాక్కులో ఒక ప్రత్యేకమైన ఉత్తేజం కన్పించేది. అంతేగాక హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం పీఠంపై మసీహ్ ఆసీనుడై ప్రవక్త గారి గౌరవ, మర్యాదలను ఆక్రమించుకున్నందున మసీహ్ నుండి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పీఠంను, గౌరవ మర్యాదలు స్వాదీన పర్చుకుంటున్న దృశ్యంను తలపింపజేసేవారు.

ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంలో ఉన్నటువంటి పౌరుషం, కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఇంత పౌరుషం మరియు ఉద్రేకం గల వారి గూర్చి నేటి ఉలమాలు చేస్తున్న ప్రచారం ఏమిటంటే వారు తమకు తాము హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కన్న ఉన్నతమైన స్థాయిని ప్రకటించుకున్నారు, లేదా అహ్మదియ్యత్‌కు ఉన్నత స్థానాన్ని ఇచ్చారు అని. (నవూజు బిల్లాహ్) వారిపై ఆశ్చర్యం కల్గుతుంది.

ఏప్పుడైనా ఏవరికైనా అల్లాహ్ తాలా ఒక ఉన్నతమైన స్థానం కల్పించినచో దానిని గూర్చి ఇతరులకు ఎలా మార్గదర్శనం కల్పిస్తాడు అనే సంఘటనలను, ఏ విధముగా మార్గదర్శనము చేయును, ఏ విధముగా వారి అంతర్గతమును కూడ వారికి స్పష్టపరచునని తెలిపిరి. ఇది సంఘటన కాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాఖ్యానము. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. మానవుడు ఇటువంటి స్థానములో నిలిచినప్పుడు (అనగా అల్లాహ్ తాలా స్వయముగా ఉన్నత స్థాయిలో నిలిపినచో) అల్లాహ్ తాలా తరపున స్వయముగా మార్గదర్శనము లభించుచూ పోవును. అతనికి ఎటువంటి రహస్య వాణి అందుననగా దానిని మనము దైవవాణి అని కూడ అనలేము, అలాగే దైవవాణితో సంబంధము లేని విషయమని కూడ అనలేము. అది అక్షర రూపంలో దైవవాణి కానందున దైవవాణి అనలేము. దైవవాణి కాదని ఎందుకు అనలేమనగా అది ఆచరణాత్మక దైవవాణిగా యుండును. మానవుని హృదయముపై అల్లాహ్ తాలా కాంతి అవతరించి విషయము ఇట్లు గలదని సూచించును. వాస్తవానికి అక్షరాలలో ఈ విషయము తెలపబడదు.

ఇట్లనిరి. కొన్ని సార్లు దీని కంటే కూడ స్పష్టముగా ఏదేని విషయము చెప్పబడినప్పుడు దానిని సత్యస్వప్నము అందురు. (స్పష్టముగా అయినప్పుడు సత్యస్వప్నము కూడ అగును.) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనేవారు. చాలా మంది నా వద్దకు వచ్చినప్పుడు వారిలో నుండి కిరణాలు వెలువడినట్లు నాకు తెలియును. తద్వారా వారిలో ఈ ఈ లోపములు లేదా విశిష్టతలు యున్నట్లు నాకు తెలియును. కాని వారికి ఆయా లోపము తెలుపే అనుమతి యుండదు. .... అల్లాహ్ తాలా తన పద్ధతి ప్రకారము మానవుడు తనకు తాను తన స్వభావమును బహిర్గతపర్చునంత వరకు అతన్ని అల్లాహ్ తాలా నేరస్తునిగా నిర్ణయించడు. కనుక ఈ పద్ధతి ప్రకారము సందేశహరులు వారి రూపుల పద్ధతి కూడ ఇటులనే యుండును. ఒక వ్యక్తి తన లోపమును స్వయముగా బహిర్గత పర్చునంత వరకు వారు అతని అంతర్గత లోపమును ఎవరితో ప్రస్తావించరు.

(అల్‌ఫజల్ 9 మార్చి 1938 పుట 3 నం.55 సంపుటి 26)

అల్లాహ్ తాలా తన ప్రియుల సత్యమును ప్రత్యక్షపరచుటకు ఎటుల ఇతరులకు కూడ సంకేతము చూపునో అను విషయము గురించి అహ్మదియేతరునితో సంభవించిన ఒక సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. “ఇతరులకు కూడ కనిపించే కిరణాలు ఒక మానవుని శరీరము నుండి ఎలా వెలువడుననే ఆలోచన ఈ సంకేతమును బాహ్యముగా భావించడం వలన మాత్రమే ఏర్పడును. ఇది సత్యస్వప్న సంఘటన అని వారు భావించినచో ఇటువంటి అనుమానములు వారి హృదయములో కలిగేవి కావు. మూసా కాలము అటుంచితే ఈ కాలములో కూడ అల్లాహ్ తాలా (10వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించుచున్న అనుచరులలో మొదటి అనుచరుని పేరు హ|జ్రత్ ఆసిమ్ బిన్ అద్ది రజియల్లాహు అనుహు. హ|జ్రత్ ఆసిమ్ (రజి) తండ్రిగారి పేరు అద్ది. వీరు బనూ అజ్‌లాన్ బిన్ హారిస్ తెగకు చెందినవారు. బనూజైద్‌బిన్ మాలిక్ తెగకు వీరు మిత్రపక్షకులు. హ|జ్రత్ ఆసిమ్ (రజి) బనూ అజ్‌లాన్ వర్గనాయకుని మరియు హ|జ్రత్ మొఅన్ బిన్ అద్ది (రజి)ల సోదరుడు.

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ ఘటనను గూర్చి ఈ విధముగా వివరణాత్మకముగా గలదు. దీనిని హ|జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు రచించారు. వారిట్లు పేర్కొనిరి. "మదీనా నుండి ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ వైపు బయలుదేరు సమయంలో మదీనాకు హ|జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్మే మక్తూమ్‌ను అమీర్‌గా నియమించిరి. ఆ తరువాత వారు మదీనా నుండి 36 మైళ్ళ దూరంలో ఉన్న రౌహా ప్రాంతానికి చేరుకున్నాకా బహుశా అబ్దుల్లాహ్ ఒక అంధుడు అనే విషయం గుర్తుకువచ్చి మరోవైపు ఖురైష్‌ల సైన్యం ఏ దిశ నుండి మదీనాపై దాడిచేయునో అనే ఆలోచనలతో మదీనాకు బలమైన నాయకత్వం అందించుటకై ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ లబాబ బిన్ మున్జిర్‌ను మదీనాకు అమీర్‌గా నియమిస్తూ వెనుకకు పంపిరి.

హ|జ్రత్ అమ్రూ బిన్ ఔఫ్ (రజి) హ|జ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. హ|జ్రత్ ఉమర్ (రజి) వారి నమాజ్ జనాజ చదువించినారు.

ఎవరైన ఇతర ముసల్మానులను సంప్రదించకుండా ఒకరి బైఅత్ చేసినచో అలాంటి వారిని మీరు అనుసరించకండి. అనగా బైఅత్ అనేది ముసల్మానులతో సంప్రదించిన తరువాతే చేయడం జరిగింది. కావున ఎవరైన ముసల్మానులను సంప్రదించ కుండా మరొకరి బైఅత్ చేసినచో అట్టి వ్యక్తిని మీరు అనుసరించకండి. బైఅత్ చేయబడిన వ్యక్తిని కూడ అనుసరించకండి. ఎందుకనగా అతడు స్వయముగా తనను తాను నాశనం చేసుకున్న వాడు కాకూడదు.

కాని రెండవ వర్గీయులు మాత్రం ఖలీఫా హ|జ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యులలో నుండి ఎన్నుకోబడాలని నిబంధన ఏమి లేదని భావించుచుండిరి. కేవలం వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఉత్తరాధిగా వ్యవహరించినచో సరిపోవునని భావించుచుండిరి. కావున ఇందుకు అందరికన్న ఎక్కువగా ఎవరు అర్హులో వారికే ఈ బాధ్యతలు అప్పగించాలని భావించు చుండిరి. ఈ రెండవ వర్గీయులలోనే మరల రెండు గ్రూపులు ఏర్పడినవి. మొత్తానికి ఆ రెండు గ్రూపుల వారు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వారి ఉత్తరాధి కారి ఒకరు తప్పకుండా ఉండాలని ఏకాభిప్రాయమును కల్గి యుండిరి.

ఏ విధముగానైతే నేను నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తగా విశ్వసించానో అదే విధముగా హుజూర్ (స) తరువాత కూడ ఖిలాఫత్ అనే వ్యవస్థ కూడ హుజూర్ (స) ఆదేశానుసారమే ప్రారంభమైనదని, ఆ వ్యవస్థను కొనసాగించాలని, దంబికుల, మార్గభ్రష్టుల చెర నుండి కాపాడబడి సాక్ష్యమిచ్చుటకు సజీవంగా ఉండాలని ఆశించెను.

అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి ప్రవక్తృత్వమును అర్థం చేసుకొను భాగ్యమును కల్పించుగాకా! ఖిలాఫత్ పట్ల వినయంతోమరియు స్వచ్ఛతను కల్పించుగాకా! (ఆమీన్).

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ|జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 23 ఆగష్టు 2019 ( 23 జహూర్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు నేను ప్రస్తావించుచున్న అనుచరులలో మొదటి అనుచరుని పేరు హ|జ్రత్ ఆసిమ్ బిన్ అద్ది రజియల్లాహు అనుహు. హ|జ్రత్ ఆసిమ్ (రజి) తండ్రిగారి పేరు అద్ది. వీరు బనూ అజ్‌లాన్ బిన్ హారిస్ తెగకు చెందినవారు. బనూజైద్‌బిన్ మాలిక్ తెగకు వీరు మిత్రపక్షకులు. హ|జ్రత్ ఆసిమ్ (రజి) బనూ అజ్‌లాన్ వర్గనాయకుని మరియు హ|జ్రత్ మొఅన్ బిన్ అద్ది (రజి)ల సోదరుడు.

హ|జ్రత్ ఆసిమ్(రజి)కు అబూబకర్ అను బిరధు గలదు. కాని మరి కొందరు హ|జ్రత్ ఆసిమ్(రజి)కు అబూ అబ్దుల్లాహ్, అబూ ఉమర్, అబూ అమ్రూ అను బిరుధులు గలవని పేర్కొన్నారు. హ|జ్రత్ ఆసిమ్ (రజి) మధ్య ఎత్తుగలవారు, వెంట్రుకలకు గోరింటాకు వేసుకునేవారు. హ|జ్రత్ ఆసిమ్ (రిజ) కుమారుడి పేరు అబుల్ బద్దా. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 354-355)(ఉసదుల్ ఘాబా సంపుటి3, పుట 111, ఆసిమ్ బిన్ అద్ది ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హ|జ్రత్ ఆసిమ్ (రజి) కుమార్తే పేరు సుహెలా. సుహెలా వివాహం అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌తో జరిగింది. వీరి ఇరువురికి నలుగురు సంతానం గలదు. వారిలో ముగ్గురు కుమారులు మొఅన్, ఉమర్, జైద్‌లతో పాటు అమతుర్రహ్మాన్ సఘ్రీ అను నామము గల ఒక కుమార్తే గలదు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 94, అబ్దుర్రహ్మాన్ బన్ ఔఫ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లవ బదర్ మైదానం వైపు బయలు దేరుచున్న సమయంలో ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ|జ్రత్ ఆసిమ్ బిన్ అద్ది (రజి)ను ఖుబా మరియు మదీనాలోని ముందు ప్రాంతమైన ఆలియాలకు అమీర్‌గా నియమించిరి. మరొక కథనములో ఈవిధముగా కూడ గలదు. రౌహా ప్రాంతమునకు చేరుకున్న తరువాత ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ|జ్రత్ ఆసిమ్ (రజి)ను మదీనాకు ముందు భాగమైన ఆలియా ప్రాంతానికి అమీర్‌గా నియమిస్తూ వెనకకు తిరిగి పంపిరి. ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ|జ్రత్ ఆసిమ్ (రజి)ను వెనుకకు పంపినప్పటికి వారిని బద్రి అనుచరులలోనే పేర్కొనడం జరిగింది. అంతేగాక ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కొరకు యుద్ద సంపధ నుండి భాగమును కూడ కేటాయించారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 355, ఆసిమ్ బిన్ అద్ది, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి3, పుట 463, ఆసిమ్ బిన్ అద్ది ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ ఘటనను గూర్చి ఈ విధముగా వివరణాత్మకముగా గలదు. దీనిని హ|జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు రచించారు. వారిట్లు పేర్కొనిరి. "మదీనా నుండి ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ వైపు బయలుదేరు సమయంలో మదీనాకు హ|జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్మే మక్తూమ్‌ను అమీర్‌గా నియమించిరి. ఆ తరువాత వారు మదీనా నుండి 36 మైళ్ళ దూరంలో ఉన్న రౌహా ప్రాంతానికి చేరుకున్నాకా బహుశా అబ్దుల్లాహ్ ఒక అంధుడు అనే విషయం గుర్తుకువచ్చి మరోవైపు ఖురైష్‌ల సైన్యం ఏ దిశ నుండి మదీనాపై దాడిచేయునో అనే ఆలోచనలతో మదీనాకు బలమైన నాయకత్వం అందించుటకై ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ లబాబ బిన్ మున్జిర్‌ను మదీనాకు అమీర్‌గా నియమిస్తూ వెనుకకు పంపిరి. ఆపై అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మే మక్తూమ్‌ను కేవలం నమాజ్‌ల కొరకు ఇమాంగా నియమిస్తూ, నిర్వాహణ బాధ్యతలు అబూ లుబాబ నిర్వహించునని ఆదేశాలు పంపిరి. ఆదే విధముగా మదీనా కు తలమానికముగా ఉన్నటు వంటి ప్రాంతమైన ఖుబాకు హ|జ్రత్ ఆసిమ్ బిన్ అద్ది (రజి)ను అమీర్‌గా

నియమించిరి. ” (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 354).

హజ్రత్ ఆసిమ్ (రజి) ఉహద్ మరియు ఖందఖ్ యుద్దాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలోను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఆసిమ్ (రజి) హిజ్రి 45వ సంవత్సరములో హజ్రత్ అమీరే ముఆవియా (రజి) పరిపాలన కాలంలో 115 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. కాని వారు 120 సంవత్సరాల వరకు జీవించినట్లు మరి కొన్ని కథనాలు తెల్పుచున్నవి. హజ్రత్ ఆసిమ్ (రజి) మరణంనకు చేరువవుతున్న సమయంలో వారి కుటుంబ సభ్యులు ఏడ్వడం ప్రారంభించారు, అందుకు హజ్రత్ ఆసిమ్ (రజి) నా కోసం మీరు ఏడ్వకండి, ఎందుకనగా నేను నా పూర్తి జీవితాన్ని పొందినాను అని తెల్పిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 355, ఆసిమ్ బిన్ అద్ది (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (అల్ అసాబ సంపుటి 3, పుట 464, ఆసిమ్ బిన్ అద్ది ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)మొత్తానికి వారు చాలా సంవత్సరముల జీవితంను పొందినారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్దము కొరకు అనుచరులను సిద్ధము చేయుచున్నప్పుడు అల్లాహ్ మార్గములో ధనమును, ప్రయాణ సాధనములకు తగిన ఏర్పాట్లు చేయుమని సంపన్నులను ప్రోత్సహించిరి. ఆ సమయంలో ప్రజలు వారి వారి స్థోమతను బట్టి దైవ మార్గములో సమర్పించిరి. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ (రజి) నాలుగు వేల దర్హమ్‌ల విలువ చేయు తమ గృహోపకారాలను దైవ మార్గములో అర్పించిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ (రజి)తో కుటుంబ సభ్యులకోసం ఇంట్లో ఏమైన వదిలి వచ్చావా? లేక పూర్తిగా తెచ్చావా? అని ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) కుటుంబ సభ్యుల కొరకు అల్లాహ్ మరియు అల్లాహ్ ప్రవక్తను వదిలివచ్చాను అని సమాధానమిచ్చిరి. హజ్రత్ ఉమర్ (రజి) తమ ఇంట్లో ఉన్న సగం ధనమును తీసుకవచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ (రజి)తో కుటుంబ సభ్యుల కొరకు ఏమి మిగిల్చినావు? అని ప్రశ్నించగా సగం ధనమును మిగిల్చాను అని సమాధాన మిచ్చిరి. ఆ సమయంలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) నూరు సౌఖ్‌లను చెల్లించిరి. 40 దర్హమ్‌లైనచో ఒక సౌఖ్ అనబడుతుంది. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్(రజి)లు ఈ భూమండలంపై గల అల్లాహ్ ఖజానాలోని ఖజానాలు అని, వీరు అల్లాహ్ ప్రీతి కొరకే ఖర్చు చేయుదురని తెల్పినారు. ఆ సందర్భములో మహిళలు కూడ తమ ఆభరణాలను అర్పించారు. ఆ సమయంలోనే హజ్రత్ ఆసిమ్ బిన్ అద్ది (రజి) 70 విస్క్‌ల ఖర్జూరాలను సమర్పించిరి. ఒక విస్క్‌లో 60సాఅలు ఉంటాయి. ఒక సాఅ 2.5 కిలోలకు సమానం. ఇలా చూసినచో మొత్తం ఖర్జూర పండ్లు 262 మన్‌లతో సమానం.(సీరత్‌హల్బియా సంపుటి 3, పుట 183-184, తబూక్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) (లుఘతుల్ హదీస్ సంపుటి 1, పుట 82, ఔఖియా, సంపుటి 4, పుట 487, విస్క్ సంపుటి 2, పుట 648, సాఅ నషర్ నుఅమాని కుతుబ్ ఖాన లాహోర్ 2005)

ఒక మన్ అనగా పాకిస్తాన్ కొలతల ప్రకారం 40 లేదా 39 లేదా 38 కిలోలు ఉండవచ్చును. మొత్తానికి హజ్రత్ ఆసిమ్ (రజి) కూడ ఆ కాలంలో చాలా పెద్ద మొత్తములో ఖర్జూర పండ్లను సమర్పించిరి. మస్జిద్ జిరార్‌ను కూలగొట్టమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినప్పుడు దానిని కూల గొట్టిన అనుచరులలో హజ్రత్ ఆసిమ్ బిన్ అద్ది (రజి) కూడ ఒకరు. ఈ ఘటణను గూర్చి ఈ విధమైన వివరణ గలదు.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. బనూ అమ్రూ బిన్ ఔఫ్ తెగకు చెందినవారు మస్జిద్ ఖుబాను నిర్మించిరి. ఆపై దానిని ప్రారంభించుటకు, అందులో నమాజ్ సల్పుటకు ఆయా తెగవారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆహ్వానించిరి. ఆ సమయంలో బనూ ఘనమ్‌బిన్ ఔఫ్ తెగకు చెందిన వారు కూడ ఆ మస్జిద్‌ను సందర్శించి, బనూ అమ్రూ వారు నిర్మించినట్లే మేము కూడ ఒక మస్జిద్‌ను నిర్మించెదమని వారు తెల్పిరి. ఆ సమయంలో అబూ అమ్రూ అను దాంబికుడు, అరాచక సృష్టి కర్త బనూ ఘనమ్ వారితో మీరు కూడ ఒక మస్జిద్‌ను, అది కూడ అందులో సాధ్యమైనంత వరకు ఆయుధాలను కూడ నిలువ చేయునట్లు గా నిర్మించుమని సూచించెను.అరాచకాలకు అడ్డాగా ఆ మస్జిద్‌ను మార్చాలనేదియే అతని ఉద్దేశము. రోమ్‌ల చక్రవర్తి అయినా కైసర్ వద్దకు నేను వెళ్ళుచున్నాను. అక్కడి నుండి రోమన్ సైన్యాన్ని తీసుకవచ్చెదనని, ఆ తరువాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులను ఇక్కడి నుండి పారద్రోలవచ్చునని వారికి చెప్పెను.

మస్జిద్ నిర్మాణం పూర్తి అయిన తరువాత ఆయా తెగకు చెందిన వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని అనారోగ్యముతో, వృద్ధాప్యంతో బాధ పడేవారు చాలా దూరం వరకు నమాజ్ సల్పుటకు రాలేక పోవుచున్నారు. కావున వారి సౌకర్యార్థం కొరకు మేము ఈ మస్జిద్‌ను నిర్మించాము. మీరు వచ్చి ఆ మస్జిద్ లో నమాజ్ సల్పి మస్జిద్ యొక్క ప్రారంభోత్సవం చేయగలరని విన్నవించుకొనిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను ఇప్పుడు ఒక ప్రయాణానికై ఏర్పాట్లు చేసుకుంటున్నాను. ప్రయాణంపై వెళ్ళుచున్నాను. నేను తిరిగి వచ్చాక ఆ మస్జిద్‌లో నమాజ్ చదువించెదను అని సమాధానమిచ్చిరి. ఆ సమయంలో హుజూర్ (స) తబూక్ యుద్ధము కొరకు సన్నహాలు చేయుచుండిరి. తబూక్ యద్ధము నుండి తిరిగి వస్తున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి ఒక గంట ప్రయాణపు దూరంలో ఉన్నటు వంటి జి అవాన్ ప్రాంతములో బస చేసిరి. ఆ సమయంలో హుజూర్ (స) పై మస్జిద్ జిరార్‌ను గూర్చి దైవ సందేశం అందినది. ఆ సూక్తులు పవిత్ర ఖుర్ఆన్‌లోని తౌబహ్ అను అధ్యాయములో గలవు. వ ల్లజీన అత్తఖజూ మస్‌జిదన్ జిరారన్ వ్వ కుఫ్‌రన్ వ్వ తఫ్‌రీఖన్ బైనల్ మూమినీన వ ఇర్ స్వాదన్ లిమన్ హారబల్లాహ వ రసూలహు మిన్ ఖబులు వల యాలిఫున్న ఇన్ అరద్‌నా ఇల్లల్ హుస్నా వల్లాహు యష్ఆదు ఇన్నహుం ల కాజిబూన్. (తౌబహ్: 107) అనగా బాధ కల్గించుటకు, అవిశ్వాసమును వ్యాపింపజేయుటకు విశ్వాసుల మధ్య భేదాభిప్రాయములను పుట్టించుటకు అల్లాహ్ అతని ప్రవక్తతో ముందే యుద్ధము చేయుచున్న వారి కొరకు నివాసమేర్పర్చుటకు ఒక మస్జిద్‌ను నిర్మించినవారు మేము మేలు తప్ప మరేమియును కోరువారము కాము అని తప్పక ప్రమాణములు చేయుదురు. నిశ్చయముగా వారు అబద్ధములాడు వారని అల్లాహ్ సాక్ష్యమిచ్చును.

ఈ సూక్తులు అవతరించిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాలిక్ బిన్ దక్షమ్ మరియు ముఅన్ బిన్ అద్దిని పిలిపించి, మస్జిద్ జిరార్‌ను కూలగొట్టుమని ఆదేశించిరి. మరి కొన్ని కథనాలలో ఈ విధముగా కూడ గలదు. హజ్రత్ ఆసిమ్ బిన్ అద్ది మరియు అమ్రూ బిన్ సకన్, హజ్రత్ హంజ (రజి)ను అమరుడిని చేసిన వహషి, సువైద్ బిన్ అబ్బాస్ (రజి) జిరార్ మస్జిద్ కూలగొట్టుటకు పంపినట్లు గలదు. షరహ్ జర్కానిలో ఈ విధముగా కూడ పేర్కొనడం జరిగింది. బహుశ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా ఇద్దరినే పంపి ఉండవచ్చును. ఆ తరువాత వారి సహాయం కొరకు మరొ నలుగురిని పంపి ఉండవచ్చును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారందరిని మస్జిద్ జిరార్‌ను కూలగొట్టి దానికి నిప్పు పెట్టి రమ్మని పంపించడం జరిగింది. వీరిట్లనిరి. వీరందరు హజ్రత్ మాలిక్ బిన్ దక్షమ్ (రజి) తెగకు చెందినవారి వద్దకు చేరుకోగానే హజ్రత్ మాలిక్ బిన్ దక్షమ్ వారితో నేను ఇంటికి వెళ్ళి నిప్పు తీసుకవచ్చుటకు నాకు కొంత సమయాన్ని ఇవ్వగలరని కోరుకొనిరి. అలా వారు ఇంటికి వెళ్ళి ఖర్జూరపు ఎండు కొమ్మకు నిప్పు అంటించుకొని వారి వద్దకు వచ్చిరి. అలా వారు మఘ్‌రిజ్ మరియు ఇషా సమయాల మధ్యలో అక్కడకు చేరుకొని మస్జిద్ జిరార్‌కు నిప్పు అంటించిరి. ఆ తరువాత దానిని పూర్తిగా కూలగొట్టిరి. ఇందులోని కొంత భాగాన్ని నేను హజ్రత్ మాలిక్ బిన్ దక్షమ్ (రజి)ను గూర్చి ప్రస్తావించినప్పుడు మీ ముందు తెలిపాను. మొత్తానికి ఆ సమయంలో మస్జిద్‌ను నిర్మించినవారు అక్కడే ఉన్నారు. కాని మంటలు అంటుకోగానే వారు చుట్టు ప్రక్కలకు పారిపోయిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత ఆ మస్జిద్ ప్రాంతాన్ని ఆసిమ్ బిన్ అద్ది గారికి ఇంటి నిర్మాణం చేసుకొనుటకు ఇవ్వాలని నిశ్చయించుకొనిరి. కాని ఆసిమ్ బిన్ అద్ది (రజి) ఆ ప్రాంతాన్ని తీసుకొనుటకు నిరాకరించిరి. ఎందుకనగా ఆ ప్రాంతమును గూర్చి అల్లాహ్ తాలా దైవవాణిని అవతరింపజేసెను. అనగా ఆ ప్రాంతములో నిర్మాణం చేపట్టడం అల్లాహ్‌కు ఇష్టము లేదు. కావున నేను ఆ ప్రాంతమును తీసుకోను అని నిరాకరించిరి. అప్పుడు ఆ భూమిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లం సాబిత్ బిన్ అక్రమ్‌కు ఇచ్చివేసిరి. ఎందుకనగా వారికి కూడ ఇళ్ళు లేకుండెను. ఆసిమ్ బిన్ అద్ది (రజి) నాకు ఇళ్ళు గలదు. నాకు అయిష్టత గలదు, అందుకే నేను మన్నించుమని కోరుచున్నాను. దీనిని సాబిత్ బిన్ అక్రమ్ ఇచ్చినచో బాగుండును, వారు ఇక్కడ ఇంటిని నిర్మించుకొందురు అని విన్నవించుకొనిరి. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మస్జిద్ ప్రాంతమును సాబిత్‌బిన్ అక్రమ్‌కు ఇచ్చివేసిరి.

ఇబ్నే ఇస్‌హాఖ్ మాత్రం మస్జిద్ జిరార్‌ను నిర్మించిన వారి పేర్లను ఈ విధముగా పేర్కొన్నారు. ఖిజామ్ బిన్ ఖాలిద్, ముఅతిబ్ బిన్ ఖషీర్, అబూ హబీబత్ బిన్ అజ్అర్, ఉబాద బిన్ హునైఫ్, జారియా బిన్ ఆమిర్, వారి ఇరువురు కుమారులు ముజ్మఅ బిన్ జారిఅ, జైద్ బిన్ జారియా, నఫీల్ బిన్ హరస్, బహ్జజ్ బిన్ ఉస్మాన్, వదీఅ. మొత్తానికి వీరందరు అబూ ఆమిర్ రాహిబ్ అనే వ్యక్తి సన్నిధిలో చేరి ఈ పని చేయడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ ఆమిర్‌ను అరాచకుడు అని పేర్కొనడం జరిగింది. (సబీలుల్ హుదా సంపుటి 5, పుట 470-472, తబూక్ యుద్ధం, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993) (షరహా జర్కాని అలల్ మవాహిబు లద్‌నియతు భాగం 4, పుట 97-98, తబూక్ యుద్ధం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకసారి దిల్లి వెళ్ళినప్పుడు అక్కడ ఉన్నటువంటి జామిఅ మస్జిద్‌ను చూసి ఇది ఎంతో అందముగా ఉన్నది, కాని " మస్జిద్‌ల అందము నిర్మాణాలతో కాకుండా స్వచ్ఛతతో నమాజ్ సల్పేవారి వలన కల్గుతుంది" అని తెల్పినారు. మరల ఇట్లనిరి. " అలా కానందునే ఈ మస్జిద్‌లన్నియు పాడుబడిపోయాయి." ఆ కాలంలో అనేక మస్జిద్‌లు పాడుబడిపోయాయి. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ చాలా చిన్నగా ఉండేది. ఖర్జూరపు వాసాలతో దానికి కప్పువేయడం జరిగింది. వర్షాకాలంలో నీళ్ళు కారిపోయేవి. " మరల ఇట్లనిరి. " మస్జిద్ యొక్క అసలైన అందము నమాజ్ సల్పువారిపై ఆధారపడి యుండును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ప్రపంచీకులు ఒక మస్జిద్‌ను నిర్మించిరి. కాని అది దేవుని ఆదేశంతో కూలగొట్టించడం జరిగింది. ఆ మస్జిద్‌కు మస్జిద్‌యే జిరార్ అని నామకరణం కూడ చేసిరి. అనగా నష్టాన్ని కల్గించునది. ఆ మస్జిద్‌ను పూర్తిగా నేల మట్టం చేయడం జరిగింది. " మరల వారిట్లనిరి. " అందుకే మస్జిద్‌ల కొరకు ధార్మికతతో నిర్మించవలెనని ఆదేశం గలదు. " (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 170).

ఇది మస్జిద్‌ల వాస్తవికత. నేటి కాలంలో ముసల్మానులలోని ఒక వర్గీయులకు మస్జిద్‌లను ఆవాసయోగ్యముగా మార్చుటకు శ్రద్ధ కల్గింది. ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఈ శ్రద్ధ కూడ వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ తరువాతయే కల్గింది. ఒకవేళ వారు సమయం కేటాయిస్తున్నచో, ధైర్యము వచ్చినచో, ప్రార్థనల వైపుశ్రద్ధ కల్గినచో చివరికి నామమాత్రముగానైన నమాజ్‌లు సలుపవలెననే ఆలోచనలు కల్గినచో అది కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ తరువాతయే కల్గింది. అందువలనే వారు ఎంతో శ్రద్ధతో మస్జిద్‌లను నిర్మిస్తున్నారు, అవి కూడ చాలా అంధముగా నిర్మిస్తున్నారు. ప్రత్యేకించి పాకిస్తాన్ వంటి దేశాలలో నమాజ్‌ల వైపు కూడ ముసల్మానులకు శ్రద్ధ కల్పించడం జరుగుతుంది. కాని ఈ మస్జిద్‌లన్నియు ధార్మికత రహిత మైనవి. అల్లాహ్ తాలా మస్జిద్ జిరార్‌ను కూల గొట్టుమని ఆదేశించుటకు ముందు అవతరింపజేసిన సూక్తులలో ధార్మికతతో నిర్మించిన మస్జిద్‌లే అసలైన మస్జిద్‌లని ఎంతో స్పష్టముగా తెలుపడం జరిగింది. కాని ఈ అహ్మదీయేతర ముస్లిం ఉలమాలు మాత్రం ధార్మికత అనగా మస్జిద్‌లో నిలబడి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నిందించడం, దుర్భాష లాడడం, దూషించడం, జమాఅత్‌ను వ్యతిరేకించడం, వంటివి చేయడం అని తమ అజ్ఞానముతో భావించసాగిరి. వీరు కేవలం మస్జిద్‌లలో జమాఅత్‌ను దూషించడమే కాకుండా ఇతర వర్గీయుల ఉలమాలను కూడ శపించడం వంటివి చేయసాగిరి. మస్జిద్‌లలో తగాదలు, గొడవలు కావడం కూడ నేడు సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొట్టుతున్నాయి. పరస్పరం దూషించుకోవడం జరుగుతుంది. ఇవన్నియు వారిలో ధార్మికత లేవని తెల్పుచున్నాయి. వారి మస్జిద్‌లలో మస్జిద్ యొక్క వాస్తవిక హక్కు నెరవేరడం లేదు. వారి నడవడిక ద్వారా అహ్మదీయులు కూడ గుణపాఠం చేర్చుకోవలెను. మన మస్జిద్‌లన్నియు ధార్మికతతో నిండియుండాలనే విషయాన్ని మన జమాఅత్ సభ్యులు గుర్తించాలి. మనం ధార్మికతను దృష్టి యందుంచుకొని మస్జిద్‌లను నమాజ్‌లలో నమాజ్ సల్పు లక్ష్యముతో రావలెను. ఇదే మస్జిద్‌ల యొక్క వాస్తవికత. ఒకవేళ ఇది స్థిరముగా ఉన్నచో, స్థిరముగా ఉన్నంత కాలం మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలను అర్హులమవుతాము.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు అనుహు ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెలిపిరి. " లిమన హారబ ల్లాహు" అను సూక్తిని విశ్లేషిస్తూ ఇట్లనిరి. ఇది క్రైస్తవుడైన అబూ ఆమిర్‌ను సూచిస్తుంది. అతని ఎత్తుగడలలో ఒక ఎత్తుగడ ఏమిటనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మస్జిద్‌లో నమాజ్ సల్పుటకు వచ్చెదరు, కొందరు ముసల్మానులు ఇటువైపు కూడ వస్తారు, ఈ విధముగా ముసల్మానుల ఐక్యతను ముక్కలు ముక్కలు చేయవచ్చునని భావించెను. ఆ అబూ ఆమిర్ తాను చూసిన ఒక స్వప్నంను కూడ అందరికి తెలియునట్లు ఈ విధముగా " వహీదన్ తరీదన్ అనగా నబీయే కరీం (స) నవూజ్‌బిల్లాహ్ దూషించబడి, ఒంటరిగా, ఏకాంతంలో మృతి చెందునట్లుగా నేనొక స్వప్నం చూశాను." ప్రచారం చేయడం జరిగింది. ఈ విషయము తెలుసుకున్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ స్వప్నం సత్యమైనదే అని తెల్పిరి. ఇతడు సత్యమే పలుకుచున్నాడు. ఈ సత్యం ఏ కోణంలో నిజమైనదనగా, " అతడు తన పరిస్థితిని స్వప్నంలో చూసుకున్నాడు. కావున చివరికి అలాగే జరిగింది." హుజూర్ (స) ఎవరి పేరును ప్రస్తావించలేదు. ఈ విషయమును గూర్చి తెల్పుచూ మరల ఇట్లనిరి. "ఇలా పేరు ప్రస్తావించక పోవడంలోని ఆంతర్యమేమనగా రాబోవు కాలంలో కూడ ఎవరైన ఇలా చేసినను అతని దుస్థితి కూడ ఇలాగే ఉండును అని అర్థం. " (హఖాయికుల్ ఫుర్ఖాన్ సంపుటి 2, పుట 310, వల్లజీన త్తఖజూ మస్‌జిదన్ జిరార సూక్తి విశ్లేషణ) .

మరల వారిట్లనిరి. నేడు కూడ శత్రువులకు ఇలాంటి దుస్థితియే పడడంను మనం చూస్తుంటాము.

మరల నేను ప్రస్తావించు అనుచరుడి పేరు హజ్రత్ అమ్రూ బిన్ ఔఫ్(రజి). హజ్రత్ అమ్రూ (రజి)కు ఉమైర్ అను పేరు కూడ గలదు. వీరి తండ్రిగారి పేరు ఔఫ్. హజ్రత్ అమ్రూ(రజి)ను అబూ అమ్రూ అని కూడ పిలుస్తుంటారు. వీరు మక్కాలో జన్మించారు. ఇబ్నే సఅద్ పేర్కొనట్లుగా వీరు యమన్‌కు చెందినవారు. (అల్ అసాబ ఫిత్తమీజ్ అస్సహాబ లి ఇబ్నే హాజర్ ఉస్కాలాని సంపుటి 4, పుట 552-553, అమ్రూ బిన్ ఔఫ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2005).(అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 254, అమ్రూ బిన్ ఔఫ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2012). అనగా వీరు యమన్ దేశస్థులు. చరిత్రకారులు, రచయితలు, జీవితఘట్టాలను రచించువారు, హదీస్‌లను క్రోడీకరించేవారు ఈ అనుచరుని పేరులో భిన్నాభిప్రా యాలను కల్గియుండిరి. వీరి విషయ సేకరణలో చాలా సమస్యలు గలవు. ఈ క్రమంలోనే ఇమాం బుఖారి, ఇబ్నే ఇస్‌హాఖ్, ఇబ్నే సఅద్, అల్లామా ఇబ్నే అబ్దుర్ బర్రాహ్, అల్లామా ఇబ్నే అసీర్ జజ్రి మొదలగు వారందరు వీరి పేరును అమ్రూ అని పేర్కొన్నారు. కాని ఇబ్నే హష్షామ్, మూసా బిన్ అక్బా, అబూ ముఅషిర్ ముహమ్మద్ బిన్ ఉమర్ వాఖ్ది మొ॥లగు వారు వీరి పేరును ఉమైర్ అని పేర్కొనడం జరిగింది. అల్లామా బదరొద్దిన్ ఐని , అల్లామా ఇబ్నే అజర్ ఉస్కాలాని వీరిద్దరు సహి బుఖారి విశ్లేషకులు. హదీస్‌లకు వివరణలు వ్రాసినారు. వీరి దృష్టిలో అమ్రూ బిన్ ఔఫ్ మరియు ఉమైర్ బిన్ ఔఫ్ ఈ రెండు పేర్లు ఒక్కరివే.

(అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ ఉమైర్ బిన్ ఔఫ్ సంపుటి 3, పుట 310, సంపుటి 4, పుట 269, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 274, అమ్రూ బిన్ ఔఫ్‌లు అన్సారి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్

| ఇమామ్ వాఖ్యములు | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**<br>**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

2002) ( ఉమ్దతుల్ ఖారి, సంపుటి 15, పుట 121, దారుల్ హయాతు తరాస్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003) (అల్ అసాబ ఫిత్తమీజ్అస్సహాబ లి ఇబ్నే హజర్ ఉస్కలాని సంపుటి 4, పుట 552-553, అమ్రూ బిన్ ఔఫ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2005)(ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 246, అమ్రూ బిన్ ఔఫ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (ఇబ్నే హిష్షామ్ పుట 463, వ మిన్ బిని ఆమిర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ఇమాం బుఖారి ప్రకారం హ్రజత్ అమ్రూబిన్ ఔఫ్ (రజి) అన్సారి , ఖురైష్‌ల తెగ అయినా బనూ ఆమీర్ బిన్ లూయికి మిత్ర పక్షకులు. కాని ఇబ్నే హిష్షామ్ మరియు ఇబ్నే సఅద్ వారిని ఖురైష్‌ల తెగకు చెందిన బనూ అమీర్ బిన్ లూయికి చెందిన వారని పేర్కొన్నారు. బుఖారి విశ్లేషకులైన అల్లామా బద్రోద్దీన్ అయిని ఈ రెండింటి మధ్య విభేదాన్ని చేదించారు. ఈ రెండు విభిన్న వాఖ్యములను ఈ విధముగా కలుపుతూ ప్రస్తావించారు. వాస్తవానికి హ్రజత్ అమ్రూ బిన్ ఔఫ్ (రజి) అన్సార్ తెగకు చెందిన ఔస్ లేదా ఖజ్‌రజ్ చెందినవారై ఉండవచ్చును. వారు మక్కాకు వెళ్ళి స్థిరపడిరి. అక్కడ కొన్ని తెగల వారికి మిత్రులుగా ఏర్పడిరి. ఈ విధముగా చూసినచో వారు అన్సారులుగా మరిము ముహాజిర్లుగా పరిగణింప బడుతారు. (సహి బుఖారి కితాబుల్ జుజ్ వల్ మువద అతి మఅ అహలుల్ హర్బి హదీస్ 3158) (ఉమ్దతుల్ ఖారి సంపుటి 15, పుట 121, దారుల్ అహాయ అత్తరాసుల్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003) (ఇబ్నే హిష్షామ్‌పుట 463,) అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 310, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

హ్రజత్ అమ్రూ బిన్ ఔఫ్ (రజి) ప్రారంభములో ఇస్లాం స్వీకరించిన వారిలో ఒకరు. (అత్తబుకాతుల్‌కుబ్రా సంపుటి 3, పుట 254, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2012)

హ్రజత్ అమ్రూ బిన్ ఔఫ్ (రజి) మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత ఖుబాలో ఉన్నటువంటి హ్రజత్ కుల్సుమ్‌బిన్ హదమ్ (రజి) ఇంట్లో బస చేశారు.

హ్రజత్ అమ్రూ బిన్ ఔఫ్ (రజి) బదర్ , ఉహద్, ఖందఖ్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసిపాల్గొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ ఉమైర్ బిన్ ఔఫ్ సంపుటి 3, పుట 217, దారుల్ అహాయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)(అల్ అసాబ సంపుటి 3, పుట 46, సఅద్ బిన్ ఖైసమ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

హ్రజత్ అమ్రూ బిన్ ఔఫ్ (రజి) హ్రజత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. హ్రజత్ ఉమర్ (రజి) వారి నమాజ్ జనాజ చదువించినారు. (అల్ అసాబ ఫిత్తమీజ్ అస్సహాబ లిఇబ్నే హజర్ ఉస్కలాని సంపుటి 4, పుట 553, అమ్రూ బిన్ ఔఫ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2005).

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరుని పేరు హ్రజత్ మఅన్ బిన్ అద్ది (రజి). హ్రజత్ మఅన్ (రజి) అన్సార్‌కు చెందిన బనూ అమ్రూ బిన్ ఔఫ్ తెగకు మిత్రపక్షకులు. (ఇబ్నే హిష్షామ్, పుట 29, అస్మా మిన్ షుఅద అల్ అఖిబతు ప్రచురణ దారే ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009)

హ్రజత్ మఅన్ (రజి) హ్రజత్ ఆసిమ్ బిన్ అద్ది (రజి) సోదరుడు. ఈ ప్రస్తావనలో వీరిని గూర్చి కూడ ముందుగానే కొంత మేరకు ప్రస్తావించడం జరిగింది. హ్రజత్ మఅన్ (రజి) 70 మంది అన్సారులతో కలసి బైఅత్ అఖ్బాలో పాల్గొన్నారు. హ్రజత్ మఅన్ (రజి)కు ఇస్లాం స్వీకరించుటకు ముందే అరబి చదవడం, వ్రాయడం వచ్చును. వాస్తవానికి ఆ సమయంలో అరబి వ్రాయడం చాలా అరుదు. హ్రజత్ మఅన్ (రజి) బదర్ , ఉహద్, ఖందఖ్, యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. హ్రజత్ జైద్ బిన్ ఖత్తాబ్ (రజి) మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిరి. ఆ తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ మఅన్ బిన్ అద్ది (రజి) మరియు హ్రజత్ జైద్ బిన్‌ఖత్తాబ్ (రజి) ల మధ్య సోధర బాంధవ్యమును నెలకొల్పిరి. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 244-245, మఅన్ బిన్ అద్ది దారుల్ అహయతు తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996).

హ్రజత్ ఉమర్ (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత నేను హ్రజత్ అబూ బకర్(రజి)తో మీరు నాతో పాటు మన అన్సార్ సోదరుల వద్దకు రమ్ము అని విన్నవించుకోగా వారు వచ్చిరి. అక్కడ మాకు బదర్ యుద్ధములో పాల్గొన్న ఇద్దరు పుణ్యాత్ములు కనిపించారు. నేను ఈ విషయాన్ని హ్రజత్ ఉర్వా బిన్ జుబైర్‌తో ప్రస్తావించగా వారు ఇట్లనిరి. ఆ ఇరువురు హ్రజత్ ఉవైమ్ బిన్ సాయీదా (రజి) మరియు హ్రజత్ మఅన్ బిన్ అద్ది (రజి) అని తెల్పిరి. (సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ షహూదుల్ మలాఇకతు బదరన్ హదీస్ 4021)

హ్రజత్ ఉమర్ (రజి) ఉల్లేఖించిన ఉల్లేఖనంను కథకుడు విశ్లేషిస్తూ, వ్రాసిన వాటిలో నుండి కొంత భాగాన్ని మీ ముందు ప్రస్తావించెదను.

హ్రజత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. నేను ముఅజిర్లలో ఎంతో మందికి పవిత్ర ఖుర్‌ఆన్ ను నేర్పించేవాడిని. వారిలో హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఒకరు. ఒకరోజు నేను వారు మనాలో ఉంటున్న ఇంట్లో ఉన్నాను. ఆ సమయంలో వారు హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) వద్దకు వెళ్ళిరి. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఇంటికి తిరిగి వచ్చి నాతో ఇట్లనిరి. నీవు కూడ నాతో వచ్చి హ్రజత్ అమీరుల్ మోమినీన్ సన్నిధికి వచ్చినటు వంటి వ్యక్తిని చూసినచో ఎంత బాగుండునో?. ఆ వ్యక్తి ఇట్లనెను. ఓ అమీరుల్ మోమినీన్! ఒకవేళ ఉమర్ మృతి చెందినచో నేను ఫలాన వ్యక్తి బైఅత్ చేయుదునని ప్రకటించుకున్న వ్యక్తిని గూర్చి మీకు తెలియునా?. అనగా హ్రజత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలంలోనే వారి తరువాత ఎవరి బైఅత్ చేయునో ముందుగానే ప్రకటిస్తున్నాడు. అంతేగాకా అతడు ఈ విధముగా కూడ తెల్పినాడు. దేవుని ప్రమాణం!. అబూబకర్ బైఅత్ కేవలం తొందరపాటుతో అలజడిలో చేయడం జరిగింది. అనగా రాబోవు కాలంలో చేయబోవు బైఅత్‌ను గూర్చియే కాకుండా నవూజు బిల్లాహ్ హ్రజత్ అబూబకర్ (రజి) బైఅత్ తొందరపాటులో, అలజడులలో చేశామని అందుకే వారికి ఖిలాఫత్ యొక్క ఆ స్థాయి లభించినది అనని పలికెను. ఈ విషయం వినగానే హ్రజత్ ఉమర్ (రజి) బాధ కల్గింది. ఆ తరువాత హ్రజత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. ఒకవేళ అల్లాహ్ కోరినచో ఈ రోజు సాయంత్రం నేను ప్రజలను ఏకం చేసి, వారి వ్యవహారాలను బలవంతముగా తన చేతిలోకి తీసుకోవాడానికి ప్రయత్నించే వారి పట్ల జాగ్రతగా ఉండమని తెల్పుదును. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఇట్లనిరి. అప్పుడు నేను హ్రజత్ ఉమర్ (రజి)తో హుజూర్ ! మీరు అలా చేయకండి. ఎందుకనగా హజ్ యాత్రలో సాధారణ ప్రజలు, మూర్ఖులు కూడ ఉంటారు. అలాంటప్పుడు మీరు వారి మధ్యలో నిలబడినప్పుడు ఇలాంటి వారిలోనే అధికులు మీ సమీపంలో ఉందురు. ఏకమవుతారు. కావున అలాంటి ప్రదేశంలో మీరు నిలబడి ఒకటి చెప్పగా వారు దానికి మరొకటి జోడిస్తూ వాస్తవాన్ని వక్రీకరించి మరొక విషయముగా వ్యాపింపజేయుదురనే ఆందోళన నాలో కల్గుతుంది. తమ వైపు నుండి మరికొన్ని మాటలను కలిపి వాటిని మరో విధముగా ప్రచారం చేయవచ్చును. ప్రజలు వాస్తవాన్ని గ్రహించలేక పోవడమే గాకా అది ఏ సందర్భమును ఉద్దేశించి చెప్పడం జరిగిందో అది కూడ తెలుసుకోలేక పోవుదురు. వారికి అర్థం కాకపో వచ్చును, అది ఎందుకు

| హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

చెబ్బుతున్నారు అని అర్థం చేసుకోలేక పోవచ్చును. దానిని గూర్చి వివరణ ఎవరు చెప్పకపోవచ్చును. ఆ తరువాత వారు హజ్రత్ ఉమర్ (రజి)కు ఇలా సలహా ఇచ్చిరి. మీరు మదీనా చేరుకునే వరకు సహనం పాటించండి. హజ్ యాత్ర రోజులవి. ఎందుకనగా అది ప్రస్థానం మరియు సాంప్రదాయక ప్రదేశం. అక్కడ ఎం జరుగుతుంది. వివేక వంతులను, జ్ఞానవంతులను వేరొక చోటుకు తీసుకెళ్ళి వారికి నచ్చజెప్ప వచ్చును. విద్యావంతులు మీరు చెప్పే విషయాన్ని అర్థం చేసుకోగలరు. సమయస్ఫూర్తితో వారు వ్యవహరిస్తారు. ఎవరికి వారు వేరు వేరు అర్థాలు తీసుకోరు. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) మీరు చెప్పినది బాగుంది. సరే అని అంగీకరించిరి. అల్లాహ్ ప్రమాణం! ఇన్షా అల్లాహ్ నేను మదీనాకు చేరుకున్న వెంటనే మొదటి ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించెదను. ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా తెల్పిరి. మేము మదీనాకు జుల్ హజ్జా మాసపు చివరి రోజులలో చేరుకున్నాము. చూస్తుండగానే జుమా రోజు వచ్చింది. మేము త్వరత్వరగా మస్జిద్‌కు చేరుకున్నాము. అక్కడికి చేరుకోగా హజ్రత్ సయీద్ బిన్ జైద్ (రజి) మెంబర్ వద్ద కూర్చొని ఉండడంను గమనించాను. కావున నేను కూడ వారి ప్రక్కనే కూర్చున్నాను. నా మోకాళ్ళు వారి మోకాళ్ళకు తగిలి కూర్చున్నాము. ఇప్పుడు వీరు పూర్తిగా వివరిస్తున్నారు. కొద్ది సేపటికే హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) మస్జిద్‌కు చేరుకొనిరి. వారు రావడంను గమనించిన నేను హజ్రత్ సయీద్ బిన్ జైద్ (రజి)తో ఇలా అన్నాను. “ వారు ఖలీఫాగా ఎన్నుకోబడిన నాటి నుండి ప్రస్తావించని విషయంను గూర్చి వారు నేడు ప్రసంగించెదరు . అందుకు సయీద్ బిన్ జైద్ (రజి) నా మాటను విని విచిత్రముగా చూసిరి. వారి ప్రక్కకు ఉన్నటు వంటి మరో అనుచరుడు కూడ విచిత్రముగా నన్ను చూస్తుండిపోయెను. ఆపై ఇంత వరకు ప్రస్తావించని విషయమును నేడు ఎలా ప్రస్తావించెదరు ఇది సాధ్యముకాదని సమాధానమిచ్చిరి.

హజ్రత్ ఉమర్ (రజి) మెంబర్‌పై కూర్చుండిపోయిరి. అజాన్ ఇవ్వడం పూర్తికాగానే వారు లేచి నిలబడిరి. అల్లాహ్‌ను కొనియాడెను. అందుకు అల్లాహ్ అర్హుడు. ఆ తరువాత ఇలా ప్రసంగించిరి. నేను ఒక విషయంను ప్రస్తావించ దలిచాను. ఆ విషయమును ప్రస్తావించడం నా కొరకు చాలా ప్పనిసరి. బహుశా ఈ విషయం నా మరణం సమీపంలో ఉన్నదని కూడ సూచించ వచ్చునో లేదో కూడ నాకు తెలియదు. కావున ఈ విషయాన్ని ఎవరైతే బాగుగా అర్థం చేసుకుంటారో, దీనిని గుర్తుంచుకుంటారో వారు తాము ప్రయాణం చేసిన ప్రతి చోట ఈ విషయాన్ని తెలియజేయగలరు. అనగా సాధ్యమైనంత వరకు ఇతరుల వరకు ఈ విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా చేరవేయుటకు ప్రయత్నించగలరు. ఒకవేళ ఎవరైన ఈ విషయాన్ని సరిగా అర్థం చేసుకోలేక పోయినచో వారు ఈ విషయంను కల్పించి చెప్పుటకు నేను ఏ మాత్రం అనుమతించను. కావున తప్పుడు సమాచారంను వ్యాపింప జేయకుము. మరల హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. అల్లాహ్ తాలా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యనిదర్శనంతో అవతరింప జేసెను. వారి (స) పై ఆదేశాలతో కూడిన ధర్మ శాస్త్ర గ్రంథమును కూడ అవతరింపజేసెను. మరల అనేక ఆదేశాలను వివరించెను. అది చాలా పెద్ద చిట్టా. ఆ హదీస్‌ను నేను వదిలి వేయు చున్నాను. మరల వారిట్లు తెల్పిరి. విన్నండి!. ఈసా బిన్ మరియమ్‌ను పొగడినట్లుగా మీరు కూడ నన్ను హద్దులు మీరి పొగడకండి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పదే పదే తెల్పిరి. వారు (స) అల్లాహ్ దాసులు, అతని ప్రవక్త అని మాత్రమే పలుకుమని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. మరల హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. నా వరకు ఈ విషయం చేరుకున్నది. అదేమనగా హజ్రత్ అబూబకర్ (రజి) కు ఖిలాఫత్ యాదృశ్చికముగా లభించదని మీలో ఒకరు ఈ విధముగా ప్రచారం చేయుచున్నారు. ఆ వ్యక్తి హజ్రత్ అబూబకర్‌ను (రజి) ఉద్దేశించి మాట్లాడాడు, మరల నా గురించి కూడ ఈ విధముగానే మాట్లాడుతూ అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ ఉమర్ మరణించినచో నేను ఫలాన వ్యక్తి బైఅత్ చేయుదును అని మాట్లాడినాడు. కావున ఎవరు కూడ అజ్ఞాంలో ఉండి ఇలాంటి పదాలు మాట్లాడకూడదు. ఈ విషయాన్ని గూర్చి మీ ముందు విడమర్చి చెప్పదలిచితిని. ఆ తరువాత హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి)ను గూర్చిన ప్రస్తావనను ప్రారంభించిరి. తొందరపాటు వలన అనుకోకుండా హజ్రత్ అబూబకర్ (రజి) బైఅత్ చేసినామని, ఫలితముగా వారు ఖలీఫాగా నియమితులైనారని ఎవరు కూడ పొరపాటున భావించకండి. శ్రద్ధగా ఆలకించండి!. మీరన్నట్లగానే అందరు అలజడి వాతవారణంలో వారి బైఅత్ చేశారు. కాని ఆ అలజడుల దుష్ప్రభావం నుండి అల్లాహ్ తాలా ఆ బైఅత్‌ను కాపాడినాడు. అప్పుడు అలజడి పరిస్థితి నెలకొన్నది వాస్తవమే. కాని అల్లాహ్ తాలా ఆయా దుష్ప్రభావముల నుండి వారిని కాపాడెను. మీలో అబూబకర్ లాంటి వారు ఎవరు లేరు. ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ఒంటెలపై ప్రయాణం చేసి వారి వద్దకు వచ్చేవారు. అనగా విజ్ఞానంలో, ఆచరణలో స్వచ్ఛతలో, సత్యతలో నిష్టాపరతలో వారి స్థాయికి చెందినవారు మరెవ్వరు కూడలేరు. ఆ తరువాత మరల కొన్ని విషయాలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. మరల హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. ఎవరైన ఇతర ముసల్మానులను సంప్రదించకుండా ఒకరి బైఅత్ చేసినచో అలాంటి వారిని మీరు అనుసరించకండి. అనగా బైఅత్ అనేది ముసల్మానులతో సంప్రదించిన తరువాతే చేయడం జరిగింది. కావున ఎవరైన ముసల్మానులను సంప్రదించ కుండా మరొకరి బైఅత్ చేసినచో అట్టి వ్యక్తిని మీరు అనుసరించకండి. బైఅత్ చేయబడిన వ్యక్తిని కూడ అనుసరించకండి. ఎందుకనగా అతడు స్వయముగా తనను తాను నాశనం చేసుకున్న వాడు కాకూడదు.

మరల హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. వాస్తవానికి ఆ రోజు ఇలా జరిగింది. అల్లాహ్ తాలా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు మరణం నిచ్చినప్పుడు అన్సారులు ముహాజిర్లకు వ్యతిరేకులుగా మారిరి. ఆపై వారందరు సఖీఫా బనూ సాఅద ప్రాంతంలో ఏకమయ్యారు. అలీ (రజి) మరియు జుబైర్ (రజి) లు, వారి ఇరువురి వెంట ఉన్నవారు కూడ మమ్ములను తిరస్కరించ సాగిరి. ఆ సమయంలో ముహాజిర్లు అందరు ఏకమై హజ్రత్ అబూబకర్ (రజి) వద్దకు చేరుకొనిరి. అప్పుడు నేను అబూబకర్‌తో అబూబకర్! పదా మనం మన అన్సారు మిత్రుల వద్దకు వెళ్ళుదాం అని విన్నవించుకుంటిని. మేము వారిని గూర్చి మాట్లాడుకుంటూ బయలు దేరాము. అన్సారులు ఏం ఆలోచిస్తున్నారు అని మేము చర్చించు కుంటూ నడుస్తున్నాము. మార్గ మధ్యలో మాకు ఇద్దరు సత్పుర్షులు కనిపించారు. నేను ముందుగా తెల్పిన కథనములో ఆ ఇద్దరు సత్పుర్షులలో ఒకరు హజ్రత్ మఅన్ బిన్ అద్ది (రజి). అన్సారులు ఎవరినైతే తమ నాయకునిగా ఎన్నుకొవాలని భావించారో వారిద్దరు మాకు మార్గ మధ్యలోనే కలిసారు. ఓ ముహాజిర్లలారా! మీరు ఎక్కడి వెళ్ళుచున్నారు? అని ప్రశ్నించిరి. అందుకు మేము అన్సారు మిత్రులను కలుసుకోవడానికి వెళ్ళుచున్నాము అని సమాధాన మిచ్చాము. అందుకు ఆ మార్గ మధ్యలో కలిసిన వారు వారిలో హజ్రత్ మఅన్ బిన్ అద్ది (రజి) కూడ ఉన్నారు. మీరు అక్కడి వెళ్ళ కూడదు. వారి వద్దకు వెళ్ళక పోవడమే మీకు శ్రేయస్సుకరమని తెల్పిరి. మీరు ఏ నిర్ణయం తీసుకోవాలన్న స్వయముగా మీరే తీసుకొండి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణం మేము ఖచ్చితముగా వారి వద్దకు వెళ్ళెదము అని వారికి సమాధానమిస్తూ ముందుకు నడుస్తూ బనూ సఅద ఉన్నటు వంటి గుడారాల వద్దకు చేరుకున్నాము.







(సహి బుఖారి కితాబుల్ హుదూద్, హదీస్ నెం 6830)

అక్కడ అన్సారులకు మరియు హజ్రత్ అబూబకర్(రజి) మరియు హజ్రత్ ఉమర్ (రజి)ల మధ్య చాలా వాదోపవాదాలు జరిగాయి. ఆ వాదోపవాదాలు ఖిలాఫత్‌ను గూర్చియే. ఇది కూడ చాలా పెద్ద చర్చయే . ఇప్పుడు సఖీఫా బనూ సఅదను గూర్చిన ఏ ఘటన అయితే హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ (రజి) వివరించారో దానిని నేను మీముందు ప్రస్తావించెదను. ఇక్కడ అన్సారులందరు కూర్చొని యున్నారు. ఈ విషయన్ని తెల్పుతూ మరల ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం తరువాత అనుచరులు మూడు బృందాలుగా ఏర్పడ్డారు. వారి ఒక బృంద సభ్యులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఇస్లామీయ వ్యవస్థను కొనసాగించుటకు ఒక ఖలీఫా అవసరం ఉండును అని భావించుచుండిరి. కాని ప్రవక్త ఉద్దేశమును కేవలం వారి కుటుంబ సభ్యులే అధికముగా అర్థం చేసుకొని ఉంటారు కావున నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యుల నుండే ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవలని భావించుచుండిరి. వారి సంతానంలో నుండి ఒకరిని నిలబెట్ట వలసిన అవసరం ఉన్నదని, ఇతర కుటుంబ సభ్యుల నుండి ఎన్నుకోబడ కూడని కొందరు వాదించుచుండిరి. ఒకవేళ ఇతర కుటుంబాలలో నుండి వేరొక వ్యక్తిని ఖలీఫాగా ఎన్నుకున్నచో వారి ఆదేశాలు ఇతరులు సరిగా పాటించరని, ఇలా వ్యవస్థలో లోపాలు ఏర్పడునని వీరి ఆలోచనలు. కుటుంబీకులలో వారి పిల్లలు లేదా సమీప బంధువైన అల్లుడు మొ॥వారు వచ్చెదరు. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ (రజి) మరల ఈ విధముగా తెల్పిరి. కాని ఒకవేళ హుజూర్ (స) కుటుంబములోనుండే ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోబడినచో ప్రజలకు ఆ కుటుంబం పట్ల విధేయత ఉన్నందున వారు సంతోషముగా వారి పట్ల కూడ విధేయత చూపును అని భావించసాగిరి. ఏ విధముగానైతే ఒక చక్రవర్తి చెప్పినట్లు ప్రజలు నడుచుకునే అలవాటును కల్గి ఉంటారు. కావున ఆ చక్రవర్తి మరణించినచో అతని కుమారుడినే మరల చక్రవర్తిగా ప్రకటిస్తుంటారు. ఫలితముగా ప్రజలు కూడ ఎంతో సంతోషముగా వారి పట్ల విధేయతను చూపుదురు.

కాని రెండవ వర్గీయులు మాత్రం ఖలీఫా హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యులలో నుండి ఎన్నుకోబడాలని నిబంధన ఏమి లేదని భావించుచుండిరి. కేవలం వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఉత్తరాధిగా వ్యవహరించినచో సరిపోవునని భావించుచుండిరి. కావున ఇందుకు అందరికన్న ఎక్కువగా ఎవరు అర్హులో వారికే ఈ బాధ్యతలు అప్పగించాలని భావించు చుండిరి. ఈ రెండవ వర్గీయులలోనే మరల రెండు గ్రూపులు ఏర్పడినవి. మొత్తానికి ఆ రెండు గ్రూపుల వారు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వారి ఉత్తరాధి కారి ఒకరు తప్పకుండా ఉండాలని ఏకాభిప్రాయమును కల్గి యుండిరి. కాని వారిలో ఏర్పడిన విభేదమేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాధికారి ఏ ఏ కుటుంబాల నుండి ఎన్నుకోబడాలి అని తీర్మాణించసాగిరి. అందరి కన్న ఎక్కువ కాలం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిక్షణలో ఉన్నవారు ఇందుకు అర్హులని కొందరు భావించ సాగిరి. అనగా ముహాజిర్లు, అందులో కూడ ఖురైష్‌లకు చెందినవారై, అరబ్బులందరు వారి మాటకు విలువనిచ్చేవారై యుండాలి. కాని కొందరు మాత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో మరణించిరి. మదీనాలో అన్సారుల ప్రాబల్యం ఉన్నందున వారే ఈ బాధ్యతలను చాలా బాగా నెరవేర్చగలరని భావించసాగిరి. మొత్తానికి ఈ విషయంలో అన్సారులకు, ముహాజిర్లకు వాదోపవాదాలు జరిగాయి. మొత్తానికి అన్సారులు, ముహాజిర్లు వాదించుకోసాగిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యవస్థతో కూడిన జీవన విధానాన్ని మా వద్ద జీవించినారని అన్సారులు భావించసాగిరి. అనగా మదీనాలోనే జీవించిన జీవితమే ముఖ్యమైన జీవితం, మక్కాలో ఎలాంటి వ్యవస్థ పూరిత జీవితం ఉండేది కాదని అందువలనే పరిపాలన దక్షిత వ్యవస్థను మేము చక్కగా అర్థము చేసుకోగలమని, కావున ఖిలాఫత్ కూడ మా హక్కే ఇతరులకు ఎలాంటి హక్కు లేదని వాదించు చుండిరి. వారు తెలుపు మరొక విషయమే మనగా, ఈ ప్రాంతము మాది. కావున స్వాభావికముగా కూడ మా మాటకు అధిక ప్రభావం ఉండునని, ముహాజిర్ల మాటకు అంతగా ప్రాధాన్యత ఉండదని వాదించ సాగిరి. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాధిపత్యం అన్సారులలో నుండే ఎన్నుకోబడాలి కాని ముహాజిర్ల నుండి కాదని భావించసాగిరి.

అందుకు భిన్నముగా ముహాజిర్లు ఇలా వాధించ సాగిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యం నుండి మేము ప్రయోజనం పొందినంతగా అన్సారులు ప్రయోజనం పొందలేదు. అంతకాలం అన్సారులు హుజూర్ (స)ను అంటిపెట్టుకొని లేరు. కావున ధర్మమును అర్థం చేసుకొను సామర్థ్యం కేవలం మాలోనే ఉన్నది కాని అన్సారులకు లేదని వాదించసాగిరి. మరల వారు (రజి) ఇలా వ్రాసిరి. ఈ విభేదించు విషయంపై ఇతరులు కూడ ఆలోచించసాగిరి. ఎవరు కూడ ఈ విషయంలో సరైన ఒక నిర్ణయం తీసుకోలేక పోవుచుండిరి. కావున అన్సారుల పక్షమున నిలిచిన ఈ చివరి వర్గీయులు బనీ సాఅద ఇంటి ప్రాంగణములో ఏకమై ఈ విషయంలో సలహాలు సూచనలు సమీకరించు చుండిరి. సఅద్ బిన్ ఉబాద ఖజ్‌రజ్ తెగకు చెందిన నాయకుడు మరియు పర్యవేక్షకుడిగా నియమించబడిన వారిలో ఒకరు. వారిని ఖలీఫాగా ఎన్నుకోవాలని వీరు ఆలోచనలు చేయుచుండిరి. ఈ క్రమంలోనే అన్సారులు పరస్పరం సంభాషించుకుంటూ ఇట్లనిరి. ఈ ప్రాంతం మనది. వ్యవసాయ భూములు మనవి. ఆస్థులు మనవి. కావున మనలో నుండే ఒకరు ఖలీఫాగా ఎన్నుబడినప్పుడే ఇస్లాంకు లాభం చేకూరును అని ముచ్చటించసాగిరి. అంతేగాకా ఈ స్థానానికి అర్హులుగా సాఅద్ బిన్ ఉబాదను మించిన వారు మరొకరు లేరు అని తీర్మాణించుకొనిరి. వారు ఇలా తీర్మాణిస్తుండగానే వారిలో కొందరు ఒక వేళ తీర్మాణాన్ని ముహాజిర్లు వ్యతిరేకించినచో పరిస్థితి ఎలా ఉంటుంది? అని చర్చించుకోసాగిరి. అందుకు వారిలో నుండి ఒకరు మనం వారికి ఇలా సమాధానమిచ్చెదము. మిన్నా అమీరున్ వ మిన్‌కుం అమీరున్. అనగా ఒక అమీర్ మీలో నుండి, ఒక అమీర్ మాలో నుండి అని తెలుపెదము. సఅద్ చాలా తెలివి గలవాడు. వారిట్లనిరి. ఇదే మన మొదటి బలహీనత అవుతుంది. అన్సారులు ఎవరినైతే ఖలీఫా లేదా అమీర్‌గా ఎన్నుకోవాలని భావించు చుండిరో వారే ఇదే మన మొదటి బలహీనత అనే పదాలను ఉచ్చరించిరి. అనగా మనలో నుండి ఖలీఫాగా ఎవరైన ఎన్నుకోబడాలి లేదా వారిలో నుండి ఎవరైన ఖలీఫాగా ఎన్నుకోబడాలి. మిన్నా అమీరున్ వ మిన్‌కుం అమీరున్ అని తెలుపడం ఖిలాఫత్ యొక్క ఆంతర్యమును అర్థం చేసుకోకపోవడమే అవుతుంది. దీని ద్వారా ఇస్లాంలో అగాథము ఏర్పడును. ఒక లోటును కల్పించిన వారమగుదుము. ఈ తీర్మాణంను గూర్చి ముహాజిర్లకు తెలియగానే వారు వెంటనే అక్కడికి చేరుకొనిరి. ఈ విషయమును హజ్రత్ ఉమర్ (రజి) ముందుగానే తెల్పినారు. ముందే ప్రస్తావించబడింది. హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి) మరి కొందరు మిత్రులు అక్కడికి చేరుకొనిరి. ఒకవేళ ముహాజిర్ల నుండి ఖలీఫాగా ఎన్నుకోబడనిచో వారిని అరబ్బులు స్వీకరించరనే విషయం వీరికి తెలుసును. ఇక్కడ కేవలం మదీనా గురించి కాదు పూర్తి అరబ్ దేశం గురించి ఆలోచించ వలసి ఉంటుంది. మదీనాలో నిశ్చయముగా అన్సారుల ఆధిపత్యం గలదు, కాని అరబ్ ప్రజలందరు మక్కా వారి నాయకత్వంను అంగీకరిస్తుంటారు. కావున ఈ సమయంలో ఎవరైన అన్సారుల నుండి ఖలీఫాగా ఎన్నుకోబడినచో అరబ్ దేశస్థులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొవలసి వచ్చును. బహుశా వారిలో చాలా మంది ఈ పరీక్ష కాలంను ఎదుర్కొనలేక పోవచ్చునని ముహాజిర్లు ఆలోచించ సాగిరి. ఎప్పుడైతే ముహాజిర్లందరు అక్కడికి చేరుకున్నారో వారిలో హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ అబూఉబైదహ్ (రజి) కూడ గలరు, హజ్రత్ ఉమర్ (రజి)ఇలా అనిరి. ఆ సమయంలో నేను ప్రసంగించుటకు ఒక పెద్ద వ్యాసంను సిద్ధం చేసుకున్నాను. నేను అక్కడికి వెళ్ళడంతోనే అక్కడ ఉపన్యసించెదను, నేను ప్రవేశ పెట్టునట్టి ఆధారాలకు అన్సారులు ప్రభావితులై, అన్సారులలో కాకుండా ముహాజిర్లలో నుండి ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవడానికి సిద్ధపడుదురు అని భావించాను. కాని మేము అక్కడికి చేరుకోగానే హజ్రత్ అబూబకర్ (రజి) ఉపన్యసించుటకు నిలబడిరి. వారు ఎం ఉపన్యసించగలరని నేను లోలోన భావించాను. కాని అల్లాహ్‌పై ప్రమాణం! నేను ఉపన్యసించుటకు సిద్ధము చేసుకున్న విషయాలన్నింటిని హజ్రత్ అబూబకర్ (రజి) ఏకదాటిగా ప్రసంగించిరి. అంతేగాకుండా వారు స్వయముగా మరికొన్ని ఆధారాలను వినిపించిరి. అప్పుడు నేను నేను ఎన్నడు అబూబకర్‌కు పోటిగా నిలువలేను అని అర్థం చేసుకున్నాను. మొత్తానికి ముహాజిర్లు కూడ ఖురైష్‌ల నుండే ఖలీఫా ఎన్నుకోబడాలని సూచించిరి. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క హదీస్‌ను కూడ అల్ అఇమ్మతు మిన్ ఖురైషిన్ అనగా ఖురైష్‌ల నుండి మీ నాయకులు ఎన్నుకోబడవలెను. ఆ తరువాత వారి ధార్మిక పరిజ్ఞానంను గూర్చి, ధర్మము కొరకు చేసిన వారి త్యాగాలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. అందుకు హుబ్బాబ్ బిన్ మున్జిర్ ఖరాజి వ్యతిరేకించిరి. ముహాజిర్ల నుండి ఖలీఫా ఎన్నుకోబడాలని చూడడంను మేము వ్యతిరేకిస్తున్నాము అని తెలిపెను. మీరు ఏ విధముగా కూడ ఈ విషయంలో

రాజి పడనిచో ఈ సమస్యకు పరిష్కారం ఒక్కటే. అదిమీలో నుండి ఒక అమీర్ మాలో నుండి ఒక అమీర్ ఎన్నుకోబడడం. అనగా ఒక ఖలీఫా ముహాజిర్ల నుండి ఎన్నుకోబడును, మరొక ఖలీఫా అన్సారుల నుండి ఎన్నుకోబడును. అందుకు సమాధానముగా హ్రజత్ ఉమర్ (రజి) బాగా ఆలోచించి మాట్లాడుము, ఒకే సమయంలో ఇద్దరు అమీరులు ఎన్నుకోబడడం సరికాదని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయం గుర్తుకు లేదా అని మందలించిరి. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇట్లనిరి. దీని ద్వారా తెలియునదేమనగా, ఖిలాఫత్ వ్యవస్థను గూర్చి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివరణాత్మకముగా తెల్పిన హదీస్‌లు కూడ ఉన్నాయి. కాని అనుచరుల దృష్టి అటువైపు వెళ్ళలేదు. అందుకు కారణం కూడ హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ముందుగా తెల్పినదై ఉండవచ్చును. మొత్తానికి హ్రజత్ ఉమర్ (రజి) వారితో మీలో నుండి ఒక అమీర్, మాలో నుండి ఒక అమీర్ అని ప్రతిపాదించడం వివేక పూర్వకముగా, ధర్మశాస్త్రపరంగా సమంజసం కాదు.

అలాంటప్పుడు హ్రజత్ అబూబకర్ (రజి) ఏ విధముగా ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు?. చూద్దాం. కొంత సేపు వాదోపవాదాలు, చర్చలు జరిగిన తరువాత హ్రజత్ అబూ ఉబైదహ్ (రజి) నిలబడి అన్సారుల నుద్దేశించి మక్కా వాసుల తరువాత విశ్వసించిన జాతులలో మీరే మొదటి వారు. కావున ఇప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత కూడ మీరే ధార్మిక లక్ష్యయాలకు భిన్నముగా వ్యవహరించువారిలో మొదటి వారిగా మీరు కాకుము. ఈ విషయం అక్కడున్న వారిపై ఎంతగా ప్రభావితం చూపినదనగా అన్సారులలో నుండి బషీర్ బిన్ సఅద్ ఖజ్‌రజి నిలబడి తమ జాతివారినుద్దేశించి ఇట్లనిరి. వీరు సత్యమునే పలుకుచున్నారు. మనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించిన సహాయ సహకారములు, చేసిన సేవలు ఏదో ఒక ప్రాపంచిక లక్ష్యముతో చేసినవి కావు. హుజూర్ (స) తరువాత మనకు నాయకత్వం లభిస్తుందని భావించి చేయలేదు. మనం కేవలం దైవ ప్రీతి కొరకు చేశాము. కావున మనలో అమీర్ ఎన్నుకోబడడం మన హక్కు అని ఇక్కడ హక్కులను గూర్చి మాట్లాడకూడదు. ఇక్కడ ఉత్పన్నమవుచున్న ప్రశ్న కేవలం ఇస్లాంకు నేడు ఏం కావాలి?. కావున ఈ కోణంలో చూసినచో ముహాజిర్లలో నుండే ఖలీఫాను ఎన్నుకోవడం సమంజసం. ఎందుకనగా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సామీప్యతను అధికముగా పొందారు. ఈ విషయంపై కూడ దాదాపు 30 నుండి 45 నిమిషాల వరకు చర్యలు వాడివేడిగా కొనసాగాయి. ఆ తరువాత అన్సార్లు కూడ ముహాజిర్ల నుండే ఒకరు ఖలీఫాగా ఎన్నుకోబడడం సబబే అనే అభిప్రాయమునకు వచ్చారు. అలా హ్రజత్ అబూ బకర్ (రజి) హ్రజత్ ఉమర్ (రజి) హ్రజత్ అబూఉబైదహ్ (రజి) పేర్లను ఖిలాఫత్ కొరకు ప్రతిపాధించారు. హ్రజత్ అబూబకర్ (రజి) స్వయముగా ఈ ఇరువురిలో అనగా హ్రజత్ ఉమర్ (రజి) లేదా హ్రజత్ అబూ ఉబైదహ్ (రజి)లలో ఒకరి బైఅత్ మనం చేయాలని తెల్పిరి. కాని వారివురు ఇందుకు అంగీకరించలేదు. పైగా వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యములో ఉన్నప్పుడు నమాజ్ కొరకు ఎవరినైతే ఇమాంగా నియమించిరో, ముహాజిర్లలలో కూడ అందరి కన్న ఉత్తములైన వారి బైఅత్ మేము చేయుదుము అని తెల్పిరి.

హ్రజత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కొరకు హ్రజత్ ఉమర్ (రజి) మరియు హ్రజత్ అబూ ఉబైదహ్ (రజి) పేర్లను ప్రస్తావించినప్పుడు హ్రజత్ ఉమర్ (రజి) ఇచ్చిన సమాధానం ముందే ప్రస్తావించబడింది. మరల హ్రజత్ ఉమర్ (రజి) ఇలా తెల్పిరి. హ్రజత్ అబూబకర్ చేసిన ఉపన్యాసంలో అనేక విషయాలు ప్రస్తావించడం జరిగింది. ఇవన్ని సబబుగానే ఉన్నవి. కాని వీటన్నింటిలో నేను ఇష్టపడనిది ఇదొక్కటే. అనగా ఖిలాఫత్ కొరకు తన పేరును అనగా హ్రజత్ ఉమర్ పేరును, హ్రజత్ అబూ ఉబైదహ్ (రజి) పేరును ప్రస్తావించడం. మరల వారిట్లనిరి. నా పేరును ఖలీఫా కొరకు ప్రతిపాదించినప్పుడు నా పరిస్థితి ఎలా ఉండెననగా, దేవునిపై ప్రమాణం!. ఒకవేళ నన్ను ముందు నిలబెట్టి నా తలను నరికినచో బాగుండేది. తద్వారా నాకు ఎలాంటి పాపము చేయు అవకాశము లభించేది కాదు. హ్రజత్ అబూబకర్ (రజి)ఉన్నటువంటి జాతికి నేను నాయకుడిగా ఎన్నుకోబడడం కన్నా నాతలను తీయడాన్నే నేను అధికముగా ఇష్టపడుతాను. అనగా వారికి అంత గొప్ప స్థాయి ఉన్నప్పుడు వారు మా మధ్యలో ఉన్నతరువాత నేను ఎలా అమీర్‌గా నియమించబడుదును. కావున నేను ఈ విషయాన్ని అయిష్టపడ్డాను. ఉపన్యాసం మాత్రం చాలా ప్రభావితమైనది.

మొత్తానికి హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా తెల్పిరి. హ్రజత్ ఉమర్(రజి) ఎప్పుడైతే ముహాజిర్లలో అందరి కన్న ఉత్తముడి బైఅత్ మేము చేయుదుము అని ప్రకటించినప్పుడు అక్కడ హ్రజత్ అబూబకర్‌ను మించి ఖిలాఫత్ మరొకరు అర్హులు కాదని అర్థం. కావున అలా హ్రజత్ అబూబకర్ (రజి) బైఅత్ పరంపర ప్రారంభమైనది. ముందుగా హ్రజత్ ఉమర్ (రజి) బైఅత్ చేయగా, తరువాత హ్రజత్అబూ ఉబైదహ్ (రజి) బైఅత్ చేసిరి. ఆ తరువాత హ్రజత్ బషీర్ బిన్ సఅద్ ఖజ్‌రజి (రజి) బైఅత్ చేసిరి. ఆ తరువాత ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన వారు ఎంతో ఉత్సాహంతో ముందుకు వచ్చి బైఅత్ చేసిరి. ఆ సమయంలో సఅద్ (రజి) చాలా అనారోగ్యముతో ఉండిరి. కాని బైఅత్ చేయు సమయంలో ఎంతో ఉత్సాహంతో తమ జాతి వారిని వెనుకకు నెట్టుకుంటూ ముందుకు వచ్చి బైఅత్‌చేసిరి. కొద్ది క్షణాలలోనే సఅద్ (రజి) మరియు హ్రజత్ అలీ(రజి) కాకుండా అందరు బైఅత్ చేశారు. చివరికి సఅద్ (రజి) కుమారుడు కూడ హ్రజత్ అబూబకర్ (రజి) బైఅత్ చేసిరి. హ్రజత్ అలీ (రజి) కొన్ని రోజుల తరువాత మరి కొన్ని కథనాల ఆధారముగా మూడు రోజుల తరువాత లేదా ఆరు మాసాల తరువాత బైఅత్ చేసినట్లు గలదు. ఆరు మాసాల కథనములో ఈ విధముగా కూడ గలదు. హ్రజత్ ఫాతిమా (రజి) అనారోగ్యముగా ఉండడం వలన బైఅత్ చేయలేక పోయారు. ఆపై వారు బైఅత్ చేయుటకు వచ్చినప్పుడు హ్రజత్ ఫాతిమా అనారోగ్యముగా ఉండడం వలన బైఅత్ చేయలేకపోయాననే కారణం కూడ చెప్పడం జరిగింది. (ఖిలాఫతే రాషిదా, పుట 39-42)

మొత్తానికి ఆ సమయంలో అందర బైఅత్ చేశారు.

హ్రజత్ ఉర్వా బిన్ జుబైర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలా మరణంనిచ్చినప్పుడు ప్రజలు హుజూర్ (స) కొరకు ఏడ్చిరి. అధికులు దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్న ముందే మేము మరణించినచో ఎంత బాగుండేది, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత విపత్తులు తలెత్తుతాయని మేము అంచనా వేశాము అని ఏడ్వసాగిరి. కాని ప్రస్తావించ బడుచున్న అనుచరుడు హ్రజత్ మఅన్ బిన్ అద్ది (రజి) మాత్రం నేను అలా భావించలేదు. ఎందుకు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్న ముందు మరణించాలి?. దేవుని ప్రమాణం! నేను ఎన్నడు అలా కోరుకోలేదు. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతో ఉన్నప్పుడు సాక్ష్యమిచ్చినట్లుగానే వారి తరువాత కూడ సాక్ష్యమిచ్చుటకు నేను ప్రాణాలతో ఉండాలని భావించాను. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 244-245)

ఏ విధముగానైతే నేను నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తగా విశ్వసించానో అదే విధముగా హుజూర్ (స) తరువాత కూడ ఖిలాఫత్ అనే వ్యవస్థ కూడ హుజూర్ (స) ఆదేశానుసారమే ప్రారంభమైనదని, ఆ వ్యవస్థను కొనసాగించాలని, దంబికుల, మార్గభ్రష్టుల చెర నుండి కాపాడబడి సాక్ష్యమిచ్చుటకు సజీవంగా ఉండాలని ఆశించెను.

ఈ విశ్వాస ప్రామాణికమునే అహ్మదీయులందరు తమలో ఇమిడింప జేసుకోవాలి. మరొక కథనము ప్రకారం హ్రజత్ మఅన్ (రజి) హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)తో కలసి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మార్గభ్రష్టులను, తిరస్కరులను అణిచివేయుటకు వెళ్ళిరి. హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) 200 గుర్రపు సౌన్యంతో హ్రజత్ మఅన్ (రజి)ను యమామా వైపు పంపిరి. (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 6, పుట 151)

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ మఅన్ (రజి)మరియు హ్రజత్ జైద్ బిన్ ఖత్తాబ్ (రజి)ల మధ్య సోదర బాంధవ్యమును నెలకొల్పిరి. ఈ ఇరువురు అనుచరులు హ్రజత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలంలో యమామా యుద్ధంలో హిజ్రి 12వ సంవత్సరములో వీరపమరణం పొందిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 244)

అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి ప్రవక్తృత్వమును అర్థం చేసుకొను భాగ్యమును కల్పించుగాకా! ఖిలాఫత్ పట్ల వినయంతోమరియు స్వచ్ఛతను కల్పించుగాకా! (ఆమీన్).

**ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్**

సయ్యద్నా హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్థారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

(2వ పేజి తరువాత )పలు సంకేతములను చూపినట్లు మనము చూచుచున్నాము. వీటిలో సత్యస్వప్న చూపు కలిగినవారికి అల్లాహ్ తాలా కాంతులను బాహ్య రూపములో చూపెను. తద్వారా దాని ఆధ్యాత్మిక స్థితితో ఆనందము పొందిరి. క్రీ.శ.1974లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లాహౌర్ పర్యటించినప్పుడు అక్కడ ఒక సమావేశములో వారు ఉపన్యాసము చేసిరి. ఒక అహ్మదీయేతర మిత్రులు షేఖ్ రహ్మతుల్లాహ్ న్యాయవాది గారు కూడ ఈ వేడుకలో ఉపస్థితులైయుండిరి. వారిట్లు తెలిపిరి. ఉపన్యాసము జరుగుచుండగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తల నుండి ఒక కాంతి స్థంబము వెలువడి ఆకాశము వైపు వెళ్లుచున్నట్లు నేను చూచితిని. అప్పుడు నా వెంట మరో మిత్రులు కూడ కూర్చొని యుండిరి. అదేమిటో చూడగలరని నేను వారితో అన్నాను. వారు చూచి అనగా ఆ రెండవ మిత్రుడు కూడ ఇది హజ్రత్ గారి తల నుండి వెలువడి ఆకాశానికి చేరుకున్న కాంతి స్థంబమని అనిరి. ఈ దృశ్యము షేఖ్ రహ్మతుల్లాహ్ గారిపై ఎంత ప్రభావము చూపెననగా వారు అదే రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేసిరి."

(తఫ్సీరె కబీర్ సంపుటి 7 పుట 120,121)

ఇవి ఎటువంటి సంకేతములనగా వీటిని చూచి ప్రజలు విశ్వాసమును పొందినారు. నేను గత ఒక జుమా కంటే ముందు ఖుత్బాలో పలు తాజా సంఘటనలను కూడ ప్రస్తావించిన విధముగా ఇవే కాక ఇతర సంకేతములను విభిన్న స్థితులలో అల్లాహ్ తాలా ఇప్పటికి ప్రజలపై బహిర్గతపరచుచున్నాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశపు ఒక సంఘటనను తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. నాకింకా గుర్తున్నది. నా సోదరి దగ్గరకు జిన్నాతులు వచ్చుచున్నారని ఒక మిత్రుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారికి వ్రాసిరి. (సాధారణముగా జిన్నాతులు ఆవహించుకుంటాయను ఆలోచన మన దగ్గర, అరబ్బులలో కూడ గలదు. ఆ జిన్నాతులను తొలగించుటకు ఎవరిని జిన్నాతులు ఆవహించునో వారిని తీవ్రముగా హింసించడం జరుగును. కొందరు జిన్నాతులను తీయడానికి జిన్నాతులు ఆవహించిన వ్యక్తిని చంపెదరు కూడ. ఏది ఏమైనప్పటికి ఎవరో ఒకరు నా సోదరి వద్దకు జిన్నాతులు వచ్చుచున్నాయని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్రాసిరి.) వారింకా ఇట్లనిరి. వారిని (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను) విశ్వసించుటకు సిద్ధముగా యున్నాము. హజ్రత్ గారు వారికిట్లు ఉత్తరము వ్రాసిరి. మీరు ఆ జిన్నాతులకు ఈ సందేశము అందించగలరు. మీరు ఒక స్త్రీని ఎందుకు ఇబ్బంది పెట్టుచున్నారు ? ఇబ్బంది పెట్టదలచినచో వెళ్లి మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ లేదా మౌల్వీ సనావుల్లాహ్ అమృత్సరీ గారిని ఇబ్బంది పెట్టండి. ఒక నిరుపేద స్త్రీని ఇబ్బంది పెట్టడంతో లాభమేమిటి ? హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా ఇట్లనిరి. సాధారణముగా ప్రజలు విశ్వసించే జిన్నాతులు ఏమి యుండవు. అసలు జిన్నాతులు ఏమి యుండవను విషయమును ఆంగ్ల బోధన ప్రకారము నమ్మే వారు నిస్సందేహముగా యండవచ్చును. తన వివేకము ఏమంటున్నాదను విషయము ఒక విశ్వాసి ముందట యుండదు. పవిత్ర ఖుర్ఆన్ ఏమంటున్నాదను విషయము అతని ముందుండును. (విశ్వాసి ఈ విధముగా ఆలోచించవలెను) జిన్నాతుల భావమును సాధారణ ప్రజలు కలిగించినట్లు జిన్నాతులు వుంటాయని పవిత్ర ఖుర్ఆన్ తెలిపినచో మేము విశ్వసించుతుము, బలపరచుదుము. కాని మానవులు తప్ప జిన్నాతులు ఏమియును యుండవను విషయము పవిత్ర ఖుర్ఆన్ చెప్పినచో మనము నమ్మవలసియుండును. (తఫ్సీరె కబీర్ సంపుటి 7 పుట 363)

సంక్షిప్తమేమనగా విశ్వాసి ప్రతి స్థితిలో పవిత్ర ఖుర్ఆన్‌ను నమ్మవలసి యుండును.

"అల్లాహ్ తాలా తన ప్రియుల గౌరవము, మర్యాదను రక్షించుటకు సన్యాసులు, పిచ్చివారిపై కూడ ఎలా ప్రభావము చూపునను విషయము తెలుపు ఒక సంఘటన (గతములో కూడ అనేక సార్లు వినియున్నాము) హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. దీనిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయాన వినిపించేవారు. ఒక సారి వారు లాహౌర్ వెళ్లిరి. షాహిద్ రహ్‌లో ఒక సన్యాసి యున్నాడు, అతని దగ్గరికి పోవలెనని కొందరు మిత్రులు అభిప్రాయపడిరి. కాని ఇతర కొందరు మిత్రులు అతడు అతి బూతు మాటలు మాట్లాడును కనుక పోకూడదని అభిప్రాయపడిరి. కాని పోవలెనని అభిప్రాయపడిన వారు అతనికి దైవవాణి అందుచున్నది, కనుక అతడేమంటాడో చూచుటకు వెళ్లి చూడవలెనని అనిరి. (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవవాణీలను పరిశీలించుటకు అతని వద్దకు పోవలెనను ఒక్కటే మార్గము వారికి కనిపించినది.) స్వయాన వారు కూడ నిరాకరించుచుండిరి. కాని మిత్రులు బలవంతము చేసి ఒకసారి తీసుకెళ్లిరి. వారిట్లు తెలిపిరి. మేము అక్కడికి చేరుకోగానే ఆ వ్యక్తి దూషించుచు హఠాత్తుగా మౌనము దాల్చెను. అతని వద్ద ఒక ఖర్బూజ యుండెను. అతను దానిని తీసి నాకందించి ఇది మీకు అంకితమని అనెను. చూసేవారు కొందరు బాహ్యమును చూచెదరు. ఇది చూసి వారింకా అతని అభిమానులైరి. అతను పిచ్చివాడని వారనిరి. కొన్ని సార్లు వివేకులకు కనిపించని విషయములు పిచ్చివారికి కూడ కనిపంచును. అతడు ప్రపంచము నుండి పూర్తిగా దూరమైనందన కొన్ని సార్లు అతనికి పరోక్ష విషయములు కనిపించును."

(అల్‌ఫజల్ 28 జూలై 1938 పుట 4 సంపుటి 26 నం. 171)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంకేతములు, చిహ్నముల పట్ల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. వీటిలోని పలు విషయములను ప్రవేశపెట్టెదను. పిచ్చి కుక్క కరిచినందున మతిస్థిమితం కోల్పోయిన రోగికి స్వస్థత కలిగిన ప్రఖ్యాత సంఘటన గలదు. దానిని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లు ప్రస్తావించిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఇటువంటి సంఘటనలు భద్రముగా లేవు. అందుకే అధికముగా ఇటువంటి సంఘటనలు లభించవు. లేనిచో ఇటువంటి వందలాది, వేలాది సంఘటనలు వారి జీవితములో లభించునని నేను భావించుచున్నాను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో బలముగా నున్న నాస్తికమును రద్దు చేయుటకు ఆకాశ సంకేతములు అతిగా అవసరముండెను. మనము రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సంకేతములను ఊహించుకొనే విధముగా అల్లాహ్ తాలా ఇటువంటి అనేక సంకేతములను ప్రదర్శించినాడు. ఉదా॥ అబ్దుల్ కరీమ్ అనే ఒక వ్యక్తి సంఘటనను నేను ప్రస్తావింతును. వారు ఖాదియాన్ పాఠశాలలో చదివేవారు. అనుకోకుండా వారిని పిచ్చి కుక్క కరిచెను. అందువలన చికిత్స కొరకు వారిని కసోలి పంపబడెను. బాహ్యముగా చికిత్స చాలా విజయవంతమైనది. కాని తిరిగి వచ్చిన కొన్ని రోజుల తర్వాత వారికి వ్యాధి తిరగబడెను. కనుక ఏదేని చికిత్స చెప్పగలరని కసోలికి టెలిగ్రామ్ పంపబడెను. కాని విచారము అబ్దుల్ కరీమ్‌కు ఇప్పుడు ఎలాంటి చికిత్స లేదని సమాధానము వచ్చెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

వారి వ్యాధి గురించి సమాచారము అందించనైనది. సంస్థ అప్పుడే ప్రారంభమయ్యెను. (అప్పుడప్పుడే ప్రారంభమయ్యెను. అహ్మదియ్య సంస్థ ప్రారంభ కాలమది) వీరు సుదూర ప్రాంతమైన దక్షిణ హైద్రాబాద్‌లోని ఒక గ్రామము నుండి విద్యాభ్యాసం కొరకు వచ్చియుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చాలా సానుభూతి కలిగినది. వారి స్వస్థత కొరకు వారు ప్రత్యేక దుఆ చేసిరి. వారింత దూరము వచ్చినారు. ఈ విధముగా వారు మృతి చెందుటను జీర్ణించుకోలేక పోతున్నానని అనిరి. మరో చోట వారిట్లు కూడ అనిరి. అతని తల్లి ఎంతో ఉత్సాహము, ఆశభావముతో ధార్మిక విద్యాభ్యాసం కొరకు ఇంత సుదూర ప్రాంతము నుండి పంపినది. అందుకే అతని కొరకు దుఆ చేయవలెనని నాలో ఒక బాధాతప్త కోరిక కలిగినది. ఏది ఏమైనప్పటికి ఈ దుఆ తర్వాత అల్లాహ్ తాలా వారికి స్వస్థత కలిగించెను. వాస్తవానికి మానవుడు పుట్టినప్పటి నుండి (ఇప్పటి వైద్య నివేదిక ఇట్లనును) ఇటువంటి రోగికి ఎన్నడు స్వస్థత కలుగలేదు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. నాకు సన్నిహితులైన ఒక వైద్యులున్నారు. వారిప్పటికి వైద్యము చేయుచున్నారు. వారు తమ విద్యార్థి దశ సంఘటన ఇట్లు వినిపించిరి. ఒక సారి దైవ ఉనికి గురించి ఇతర విద్యార్థితో మాట్లాడుచుండిరి. దేవుడు యున్నాడు, ఈ విధముగా దుఆలను వినును, ఇటుల చికిత్స జరిగినదని ఈ సంఘటనను సాక్ష్యముగా ప్రవేశపెట్టిరి. దేవుని ఉనికిని విశ్వసించని ఆ ఎదుటి విద్యార్థి ఇటువంటి రోగులు బ్రతక గలరు, ఇదేదో అసంభవ విషయము కాదని అనెను. అనుకోకుండా అదే రోజు కళాశాలలో ఒక ప్రొఫెసర్ ఉపన్యాము "కుక్క కరిచిన వ్యక్తి" అను శీర్షికపై యుండెను. అనగా కుక్క కరిచిన వ్యక్తి స్థితి ఎట్లుండును. ప్రొఫెసర్ ఉపన్యాసము కొరకు నిలబడి అతడు ఈ వ్యాధికి వ్యాధి తిరగబడక ముందే చికిత్స చేయవలెను, అతి త్వరగా ఇటు వైపు దృష్టి సారించాలనే అంశమును గట్టిగా చెప్పడం మొదలు పెట్టెను. నేను ఈ విషయమును స్పష్టము చేయుటకు వ్యాధి తిరగబడిన తర్వాత రోగికి స్వస్థత కలుగవచ్చునని కొందరంటున్నారని అడిగితిని. అందుకు ప్రొఫెసర్ కసురుకొని ఇది ఎన్నటికి సాధ్యము కాదని అనెను. ఇటుల అనేవాడు అవివేకి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. సారాంశమేమనగా ఈ వ్యాధికి చికిత్స లేదు, ఎన్నడు చేయబడలేదు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆతో మియా అబ్దుల్ కరీంకు అల్లాహ్ తాలా స్వస్థత కలిగించెను. అల్లాహ్ కృపానుసారము వారిప్పటి వరకు సజీవముగా యున్నారు. (మీరు ఇది ప్రస్తావించుచున్నడు) ఈ ప్రకృతి చట్టము పైన ఒక అధికారి అయిన ఉనికి గలదని, అతని హస్తములో స్వస్థత శక్తి గలదని నిరూపితమైనది.

(హస్తీ బారీ తాలా-అన్వారుల్ ఉలూమ్ సంపుటి 6 పుట 328,329)

మరో సంఘటనను వారిట్లు ప్రస్తావించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు అమెరికా నుండి ఇద్దరు పురుషులు ఒక స్త్రీ వచ్చిరి. ఒక వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారి ప్రకటన గురించి సంభాషించెను. సంభాషణ మధ్యలో హజ్రత్ మసీహ్ నాస్రీ అలైహిస్సలాం ప్రస్తావన వచ్చెను. వారు దేవుడని ఆ వ్యక్తి అనెను. వారు దేవుడనుటకు మీ దగ్గర ఏ నిదర్శనము గలదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి. వారు మహిమలు చూపిరని అతడనెను. మహిమలు మేము కూడ చూపెడుతున్నామని వారనిరి. నాకేదైనా మహిమ చూపగలరని అతడనెను. నీవు స్వయముగా నా మహిమ అని వారనిరి. (అనగా ప్రశ్నించిన ఆ అమెరికా వాసిని నీవు నా మహిమ అని అనిరి.) ఇది విని అతడు ఆశ్చర్యపడెను. నేనెలా మహిమ అని అతడనెను. వారిట్లనిరి. ఖాదియాన్ ఒక చిన్న, ఎవరికి తెలియని గ్రామము. అతి సాధారణ ఆహార వస్తువులు కూాయిక్కడ లభించేవి కావు. తుదకు ఒక్క రూపాయి పిండి కూడ లభించేది కాదు. ఎవరికైనా అవసరమున్నచో గోధుమలు తీసుకొని పట్టించుకొనేవారు. నేను నీ పేరును ప్రపంచములో గొప్ప స్థాయికి చేర్చుదును, ప్రపంచములో నీవు ఖ్యాతి చెందేలా చేయుదునని అల్లాహ్ తాలా ఆ కాలములో నాకు తెలిపెను. నలు వైపుల నుండి ప్రజలు నీ వద్దకు వత్తురు. వారి సౌకర్యము, వసతికి చెందిన సామాగ్రి కూడ ఇక్కడికే వచ్చును. యాతూన మిన్ కుల్లి వజ్జిన్ అమీఖ్ అన్ని రకాల ప్రజలు, ప్రతి దేశ ప్రజలు నీ వద్దకు వత్తురు. యాతీక మిన్ కుల్లి వజ్జిన్ అమీఖ్ ఎంత అధికముగా వత్తురనగా వారు వచ్చిన రహాదారులు గుంతలమయమగును. (గుంతలు పడును) దారులు ఎంత గుంతలమయమైనవో ఇప్పుడు చూడుము. బటాలా నుండి ఖాదియాన్‌కు వచ్చే రహదారిలో గత సంవత్సరమే ప్రభుత్వము రెండు వేల రూపాయల మట్టి పోయించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతనితో ఇట్లనిరి. నీవు అమెరికా నుండి నా వద్దకు వచ్చినావు. నీకు నాతో ఏ సంబంధముండెను. నేను ప్రకటన చేయనంత వరకు నేనెవరికి తెలుసు. కాని నేడు నీవు అంత దూరము నుండి నడిచి వచ్చినావు. ఇదే నా సత్యమునకు నిదర్శనము. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. నాకింకా మంచిగా గుర్తున్నది. ఈ సంభాషణ జరుగుచున్నప్పుడు, మీరు ఏదేని ఒక మీ మహిమ చూపగలరని ఆ వ్యక్తి అన్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీనికి ఏ సమాధానమిత్తురని అందరు ఆశ్చర్యపడిరి. మహిమలు ఏ విధముగా బహిర్గతమగునో తెలుపుటకు మహిమల గురించి వారొక ఉపన్యాసము చేయుదురని అందరు భావించిరి. కాని అతడు తన మాటను ముగించగా, అంగ్లము నుండి ఉర్దూలో అనువాదము చేసి వారికి వినపించగానే వెంటనే ఇదే సమాధానమిచ్చిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. ఇది ఒక చిన్న విషయముగా యుండెను. కాని ప్రతి వ్యక్తి వివేకము ఇంత వరకు చేరలేదు. ఇప్పటికి వివేకముతో ఆలోచించిన వ్యక్తి ఇదేమైనా మహిమా అని అనును. కనులు తెరిచియున్నవారు, వివేకము, తెలివి గల వారు ఇది గొప్ప మహిమ అని భావింతురు. సత్యమును స్వీకరించువాని కొరకు ఇదే సరిపోవును. నా సత్యములో లక్షలాది సంకేతములు చూపబడినవని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. కాని లెక్కించలేనన్ని సంకేతములు చూపబడివని నేనందును. మిర్జా గారి దైవవాణీలు కూడ ఇన్ని లేవని కొందరు అవివేకులందురు. కనుక సంకేతములు ఇన్ని ఎట్లగును ? కాని ఒక్క దైవవాణితో కూడ లక్షలాది సంకేతములు బహిర్గతము కావచ్చునని వివేకవంతులు, తెలవిగలవారు అర్థము చేసుకోగలరు.

ఒక కథ చాలా ప్రాచుర్యం పొందినది. కొన్ని వేల, లక్షల మంది సిద్ధము చేసిన ఒక లడ్డూ రేపు నేను మీకు చూపింతునని ఒక వ్యక్తి తన సోదరుని కుమారులతో అనెను. రెండవ రోజు భోజనము చేయుటకు కూర్చున్నప్పుడు లడ్డూ భుజించే ఆశతో వారేమియును తినక ఆ లడ్డూ ఇవ్వగలరని చిన్నానతో అనిరి. అతడు ఒక సాధారణ లడ్డూ తీసుకొని వారి ముందు పెట్టెను. మీతో నేను వాగ్దానము చేసిన లడ్డూ ఇదేనని అనెను. ఇదెట్లు కొన్ని లక్షల మంది సిద్ధము చేసిన లడ్డూ అయ్యెనని వారనిరి. మీరు కాగితము, కలము తీసుకొని వ్రాయడం మొదలు పెట్టండి. నిజముగానే ఈ లడ్డూను కొన్ని లక్షల మంది సిద్ధము చేసినారని నేను మీకు తెలిపెదను. చూడుము! ఒక దుకాణాదారుడు దీనిని సిద్ధము చేసెను. దీనిని సిద్ధము చేయుటకు ఉపయోగించిన వస్తువులను దుకాణాదారుడు కొందరు వ్యక్తుల నుండి కొనుగోలు చేసెను. వాటిలోని ఒక్కో వస్తువును

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 26 sep 2019 Issue No. 39

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

వేలాది మంది సిద్ధము చేసిరి. ఉదా॥ చక్కరనే తీసుకొండి! దీనిని సిద్ధము చేయుటలో ఎంత మంది కష్టపడిరి. కొందరు దీనిని రుబ్బిన వారున్నారు. కొందరు రసము తీసిన వారున్నారు. కొందరు మోసుకొని పొలము నుండి తెచ్చినవారున్నారు. కొందరు నాగలి దున్నిన వారున్నారు. నీరందించువారున్నారు. నాగలిలో ఉపయోగించిన లోహమును సిద్ధము చేయువారున్నారు. ఈ విధముగా అందరిని లెక్కించినచో ఎంత మంది అగుదురు ? ఇంకా చక్కెరతో పాటు ఇందులో పిండి గలదు. దీనిని సిద్ధము చేయువారిని అంచనా వేయుము. ఈ విధముగా ఇంత సంఖ్య కాదా ? ఇది విని సోదరుని కుమారులు అవును నిజమేనని అనిరి. ఈ విషయము వారికి అర్థము కాలేదు. కాని ఆ వ్యక్తి వివేకవంతుడు అయినందున ఒక లడ్డూ సిద్ధము అగుటలో లక్షల మంది కృషి జరిగినదని అతడు గమనించుచుండెను.

ఇందులో అతడు ప్రాపంచిక విధానములో ఉపదేశము చేసెను. ఆధ్యాత్మిక సత్కార్యులు కూడ ఇటులనే చేసిరి. (అనంతరం వారు మిర్జా మజ్‌హర్ జానెజానాఁ సంఘటనను ప్రస్తావించిరి) బటాలాకు చెందిన ఒక వ్యక్తి గులాం నబీకు వారు రెండు లడ్డూలు ఇచ్చిరి. అతడు నోట్లో వేసుకొని ఆరగించెను. కొద్ది సమయము తర్వాత నీవు ఆ లడ్డూలను ఏమి చేసినావని వారడిగిరి. భుజించినానని అతడనెను. ఇది విని వారు ఎంతో ఆశ్చర్య రీతిలో హాఁ! భుజించితివా ? అని అడిగిరి. అవును భుజించినానని అతడనెను. ఇదే విధముగా వారు పదే పదే అతడిని అడుగుచు ఆశ్చర్యము వ్యక్తపరచుచుండిరి. ఇంత త్వరగా భుజించితివా. వీరే విధముగా భుజింతురో చూడాలని అతనికి ఆలోచన కలిగెను. ఒక రోజు ఒక వ్యక్తి వారి వద్దకు కొన్ని లడ్డూలు తెచ్చెను. వాటిలోని ఒక లడ్డూ తీసుకొని వారు ఒక దస్తిలో పెట్టుకొనిరి. దానిలోని ఒక గింజ తీసుకొని ఇట్లు ఉపన్యాసము మొదలు పెట్టిరి. నేనొక సామాన్య వ్యకిని. నా కొరకు అల్లాహ్ తాలా ఇంత పెద్ద వరమును పంపెను. ఇందులో ఏ ఏ వస్తువులు కలిసినవి. అనంతరం దీనిని ఎంత మంది సిద్ధము చేసినారు కావచ్చును. నాలాంటి సాధారణ వ్యక్తి కొరకు అల్లాహ్ తాలా ఈ వరమును పంపినాడా ? ఈ విధముగా ఉపన్యాసము చేయుచు తన నిరాడంబరతను, విధేయతను ప్రస్తావించుచు, అల్లాహ్ తాలాను ప్రశంసించుచుండిరి. ఇలా జుహర్ నుండి మొదలి పెట్టగా మొదటి గింజ మాత్రమే భుజించగా అస్ర్ అజాన్ అయినది. దానిని వీడి ప్రక్షాళన చేయుటకు నిలబడిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇట్లనిరి. ఇదే విషయము ? అదేమనగా ఈ లడ్డూలో వారికి అల్లాహ్ తాలా వేలాది సంకేతములు కనిపించుచుండెను. తిండిబోతు చూస్తుండగానే నాలుగైదు, పది, ఇరవై లడ్డూలను ఆరిగించవచ్చును. కాని మజ్‌హర్ జానె జానాఁ కొరకు ఒక్క లడ్డూయే భారమయ్యెను. దానిని ఆరగించుటకు అల్లాహ్ తాలా ఉపకారములను గుర్తు చేసుకోగా నడుము విరిగిపోవుచుండెను. వాస్తవానికి వివేకమే ఒక చిన్న వస్తువును పెద్దదిగా చేయును, అవివేకము కనిపించే పెద్ద వస్తువును కూడ చిన్నదిగా చేసి చూపును. ఇదే విధముగా వివేకము పెద్దగా కనిపించు ఒక వస్తువును చిన్నదిగా చేసి చూపును. అవివేకము సాధారణముగా కనిపించుచున్న వస్తువును గొప్పగా చేసి చూపును. వివేకవంతుడు చిన్న చిన్న విషయములలో కూడ అల్లాహ్ తాలా పెద్ద పెద్ద సంకేతములను చూడును. అవివేకుడు పెద్ద పెద్ద, ముఖ్య విషయములలో ఏమియును గ్రహించడు.

నా సత్యము కొరకు అల్లాహ్ తాలా లక్షలాది సంకేతములను చూపినాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేవారు. ఇది పూర్తిగా నిజమే. (ఇందులో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇట్లనిరి) వారి సత్యమును అల్లాహ్ తాలా చూపిన సంకేతములను గణించలేమని నేనందును. కాని ఎవరి కొరకు ? (ఈ సంకేతములను ఎవరి కొరకు చూపినారు ?) తెలివిగల వారి కొరకు. ఎవరైనా వారి సత్యమునకు సంకేతములను చూచుటకు ఇక్కడికి వచ్చినచో ఇక్కడ ముందట కనిపించుచున్న నిర్మాణములన్నియు (ఇది ఖాదియాన్‌లోని మస్జిద్ అఖ్సాలో నిలబడి మాట్లాడుచున్నారు.) వీటిలో కొన్నిటిని వీడి మిగతావన్ని వారి సంకేతములే. అహ్మదియ్య వీధి దాటి ముందుకు నిర్మాణమైన గృహములు, సిద్ధము చేయబడిన స్థలము, దానిలో పోయబడిన ఒక్కొక్క మంటి బస్త ఒక సంకేతమే. ఇక్కడ ఎంత పెద్ద బొంద యుండెననగా ఒక ఏనుగు మునిగి పోవచ్చును. (మట్టి పోసి పోసి అది నిండినది, తర్వాత నివాసమేర్పాటైనది. ఇంకా ఖాదియాన్ నుండి ఉత్తరము వైపు వెళ్లుము. అక్కడ కనిపించుచున్న పెద్ద పెద్ద భవనములు, వాటి ఒక్కొక్క ఇటుక సున్నపు ఒక్కొక్క రవ్వ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు నిదర్శనము. ఇంకా ఖాదియాన్‌లో నడుచుచు కనిపించుచున్న వ్యక్తులందరు, వారు హిందువులైనను, సిక్కులైనను, అహ్మదియేతరులైనను, అహ్మదీయులైనను అందరు వారి సత్యమునకు నిదర్శనములే. అహ్మదీయులు ఎందుకనగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమును చూచి తమ ప్రాంతము, గృహములను వీడి వచ్చి ఇక్కడి వారే అయినారు. అహ్మదియేతరులు, ఇతర మతస్తులు ఎందుకనగా ఇప్పుడున్న వారి జీవన విధానము, వస్త్రధారణ మొ॥ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటన కంటే ముందు యున్నట్లు లేదు. ఇప్పుడున్న వారి తలపాగా, వారి చొక్కా, వారి పైజామా, వారి గృహములు, వారి నగదు, వారి ధనము అంతకుముందు లేకుండెను.

(నేడు ఖాదియాన్ ప్రగతి ఇందుకు నిదర్శనము. ఖాదియాన్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం నగరమని నేటికి ప్రజలు వెళ్లుదురు. ఇదేదో ఒక నగరము, ఇతర నగరముల వలె దీని జనాభా కూడ పెరుగుచున్నది, అభివృద్ధి చెందుచున్నది లేదా నగరము వ్యాపించుచున్నదని వెళ్లరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాపించిన సమావేశమగును, మా వ్యాపారము కటకటలాడునని నేడు కూడ వ్యాపారులు ఆశాభావంతో యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వలన ఇతరులకు ఆర్థికంగా కూడ నగరములో ప్రగతి లభించుచున్నది. ఏది ఏమైనప్పటికి). హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటన చేయగానే ప్రజలు వారి వద్దకు వచ్చిరి. వారు కూడ లబ్ది పొందిరి. లా యశ్ఖా జలీసుహుమ్ వలన వీరికి కూడ వరము లభించినది. ఇవన్నియు వారి సత్య సంకేతములే. (హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. దూరము పోవలసిన అవసరము లేదు. ఇదే మస్జిద్ (వారు ఖుత్బా ఇచ్చుచున్న స్థలము) ఈ కట్టె, ఈ స్థంబము ఇవన్నియు సంకేతములే. ఎందుకనగా ఇవి గతములో లేకుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసిన తర్వాత చేయబడినవి. లక్షలాది సంకేతములు ఇక్కడే లభించవచ్చును. తర్వాత వార్షిక సమావేశములో వచ్చువారిలో ప్రతి ఒక్కరు ఒక సంకేతమే. అల్లాహ్ దానిని ప్రతి సంవత్సరం బహిర్గతపరచును. అవి లక్షల సంకేతములని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా తక్కువ అంచనా వేసినారు. అవి ఎన్ని యున్నవనగా ఏ మానవ శక్తి వాటిని లెక్కించలేదని నేనందును. కేవలము అల్లాహ్ తాలా అంచనాకు అందును. ఈ సంకేతములు మనకు విశ్వాసమును బలపరచునవి అయినట్లే ఈ సూక్తి అనుసారము ఇక్కడికి వచ్చు ప్రతి వ్యక్తి మొదటగా కనులు తెరిచి ఎన్ని సంకేతములో చూచి, తాను కూడ ఒక సంకేతమని గ్రహించవలెనని సూచించును. (ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 5 పుట 354-357)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz